

చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



# గన్నవరం విధ్వంసం - ప్రజలకు బహిరంగ లేఖ



రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వ ఆరాచక, విధ్వంసకర పాలనలో ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారాయి. ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నిస్తే... ప్రజలు, ప్రతిపక్షాలపై దాడులు, కేసులు, హింసాత్మక ఘటనలు, పోలీసు టార్చర్ అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఇందుకు గన్నవరం విధ్వంసం ఒక తాజా ఉదాహరణ. గన్నవరం ఘటనలో తెలుగు దేశం పార్టీ కార్యాలయంపై, పార్టీనేతల ఇళ్లపై, కార్యకర్తలపై దాడులు చేసి వారిఆస్తులు ధ్వంసం చేయడంతో పాటు వారినే పోలీస్ టార్చర్‌కు గురిచేసి, ఆ బాధితులనే నిందితులుగా మార్చి, జైలుకు పంపిన వైనంపై వాస్తవాలు మీ దృష్టికి తేవడానికి ఈ బహిరంగ లేఖ రాస్తున్నాను.

అరాచక పాలనతో ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. జీవితాంతం కష్టపడి పేదలు సంపాదించుకున్నఆస్తులను కబ్జా చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తల నిర్బంధాలు, అక్రమ కేసులు, బడుగు, బలహీన, దళిత, మైనారిటీ వర్గాలకు వేధింపులు, మహిళలపై ఆకృత్యాలకు రాష్ట్రం వేదికగా మారింది. పన్నులపై ప్రజలు ప్రశ్నిస్తే కేసులు, జాబ్ క్యాలెండర్ గురించి గళమెత్తితే నిరుద్యోగ యువతకు వేధింపులు, ధాన్యం బకాయిలు అడిగితే రైతులకు బేడీలు, జీతాలు అడిగితే ఉద్యోగులకు బెదిరింపులు అన్నట్లు పరిస్థితి మారింది. కోవిడ్ సమయంలో మాస్క లు అడిగిన డాక్టర్ సుధాకర్, మద్యంపై ప్రశ్నించిన ఓం ప్రతాప్‌ల ప్రాణాలు తీశారు. ఇసుక మాఫియాను ప్రశ్నించిన వరప్రసాద్ కు పోలీస్ స్టేషన్ లోనే శిరోముండనం చేశారు. ఇలాంటి ఘటనలు ఈ పాలనలో కోకొల్లలు.

ఇలాంటి సందర్భంలో రాష్ట్రంలో ఉన్న దారుణ పరిస్థితులపై ప్రజలను చైతన్యవంతులను చేయడానికి నేను చేపట్టిన పర్యటనలకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన కనిపిస్తోంది. ఇటీవల జగ్గంపేట, పెద్దాపురంలో మా పర్యటనల అనంతరం, ప్రజా స్పందన చూసి భయపడిన ఈ ప్రభుత్వం, అనపర్తి సభకు అడ్డంకులు సృష్టించింది. సభకు ముందగా అనుమతులు ఇచ్చిన పోలీసులు ప్రభుత్వ ఒతిడితో అడ్డంకులు సృష్టించారు అయితే నాడు సహాయ నిరాకరణ ఉద్యమంలో మహాత్మా గాంధీజీ చేసిన దండి మార్చ్ స్పూర్తితో, నేను 7 కిలోమీటర్లు నడిచి అనపర్తి మార్చ్ నిర్వహించాను. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ, ప్రభుత్వ తీరును ఎండగడుతూ సాగిన అనపర్తి సభ విజయవంతం అయ్యింది. దీంతో సిఎం ఒత్తిడితో ఎన్నడూ లేని విధంగా ఏకంగా వెయ్యిమందిపై అనపర్తిలో టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారు. ఆంక్షలు, నిర్బందాలు ఉన్నా అద్భుతంగా జరిగిన సభతో ఉలిక్కిపడిన జగన్, గన్నవరంలో కొత్త కుట్రకు తెరలేపాడు. హింసాత్మక ఘటనలతో ప్రజల, ప్రతిపక్షాల గొంతు నొక్కక పోతే ఇక లాభం లేదని భావించి, గన్నవరం విధ్వంసాని పాల్పడ్డాడు.

ప్రజల తరుపున గళం వినిపిస్తున్న బడుగు బలహీన వర్గాలను అణిచివేయాలనే కుట్రలో భాగంగానే గన్నవరం హింసకు పాల్పడ్డారు. ఈ నెల 20వ తారీఖున గన్నవరంలో కొంతమంది కళంకిత పోలీసు అధికారుల సహకారంతో వైసీపీ గూండాలు ప్రణాళికా బద్ధంగా తెలుగుదేశం నేతలపై దాడులు, పార్టీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించారు. స్థానిక శాసన సభ్యుడి అరాచకాలను, సంకల్ప సిద్ధి స్కాంలో అక్రమాలను గన్నవరం టీడీపీ బీసీ నేత, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా గట్టిగా ప్రశ్నించారు. దీంతో ఆ స్థానిక ఎమ్మెల్యే అనుచరులు దొంతు చిన్నాకు ఫోన్ చేసి మా నేతనే విమర్శిస్తావా అంటూ బెదిరించారు. 20వ తేదీ ఉదయం 11.30 గంటలకు వైసీపీ గూండాలు దొంతు చిన్నా ఇంటిపై దాడికి పాల్పడ్డారు. చిన్నా ఇంట్లో లేకపోవడంతో ఆయన భార్య పట్ల అనుచితంగా ప్రవర్తించారు. ఈ సమయంలో బాధితులు పోలీసు సాయం అర్థించినా వారు స్పందించలేదు. దీంతో అదే రోజు సాయంత్రం నియోజకవర్గ నేతల సహకారంతో ఘటనపై ఫిర్యాదు చేసేందుకు చిన్నా సతీమణి రాణి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. టీడీపీ నేతలంతా పోలీస్ స్టేషన్ కు వెళ్లిన సమయంలో, వైసీపీ కార్యాలయం నుంచి వచ్చిన వైసీపీ రౌడీ మూకలు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విధ్వంసం సృష్టించారు. కార్లు, ఇతర వాహనాలు తగలబెట్టారు. కార్యకర్తలు, నేతలపై దాడులుచేశారు. ఈ సమయంలో పార్టీ కార్యకర్తలు ఆత్మరక్షణ, ఆస్తులు రక్షణకు అక్కడికి వచ్చిన పాపానికి టీడీపీ వారిపైనే పోలీసులు జులుం ప్రదర్శించారు. ఘటనపై నిరసనలు తెలుపుతున్న టీడీపీ కార్యకర్తలపై రెండో సారి కూడా వైసీపీ గూండాలు పోలీసుల ఆధ్వర్యంలో దాడులకు పాల్పడ్డారు. మళ్లీ రాత్రి 8 గంటలకు దొంతు చిన్నా ఇంటికి వెళ్లి అతని వాహనాన్ని దహనం చేశారు. ఒక్క రోజు వ్యవధిలో బిసి నాయకుని ఇంటిపై ఈ స్థాయి దాడి జరగడం బలహీన వర్గాలకు రక్షణ లేదన్న విషయం స్పష్టం చేస్తోంది.

ఇలా రోజంతా యదేచ్ఛగా విధ్వంసం జరుగుతున్నా, ఘటనపై ఎప్పటికప్పుడు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. మా నేతలు జిల్లా ఎస్పికీ ఫోన్ చేసినా స్పందించలేదు. కనీసం అదనపు బలగాలు తెచ్చి పరిస్థితిని చక్కదిద్దలేదు. ఈ దాడుల ఘటనలు అన్నీ అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో, అక్కడ ఉన్న వారి ఫోన్ లలో రికార్డు అయ్యాయి. వాస్తవాలు ఇలా ఉంటే యావత్ సమాజం విస్తుపోయేలా బాధితులైన టీడీపీ కార్యకర్తల పైనే హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారు. కత్తులు, కర్రలు, ఇనుప రాడ్లు,

11ఆ

ప్రత్యేకం

చైతన్యరథం

https://www.telugudesam.org/

# గన్నవరం విధ్వంసం - ప్రజలకు బహిరంగ లేఖ

(మొదటిపేజీ తరువాయి)
రాళ్లతో వైసీపీ శ్రేణులు, వారికి నాయకత్వం వహిస్తున్న గూండాలు స్వైరవిహారం చేసినా పోలీసులు వారిని కనీసం నిలువరించలేదు. పోలీసులు దాడిలో బాధితులైన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై హత్యాయత్నం, అట్రాసిటీ సెక్షన్ల కింద అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారు. ఈ క్రమంలో కొత్త తరహా విష సంస్కృతికి జగన్ శ్రీకారం చుట్టాడు. శాంతి భద్రతలు పరిరక్షించాల్సిన పోలీసుల చేతనే తప్పుడు కేసులు పెట్టించి, తన వికృత రాజకీయానికి పావులుగా వాడుకున్నాడు. పోలీసు వ్యవస్థను, పోలీసు అధికారులను తమ రాజకీయ అవసరాలకు వాడుకుని వారినీ బలిపశువులు చేస్తున్నారు. ఈ కుట్రలో భాగస్వాములు కావొద్దని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఘటనలో 40 మందికి పైగా టీడీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వారిలో కొందరిని పోలీసు కస్టడీలో దారుణంగా హింసించారు. మహిళలు అని కూడా చూడకుండా అక్రమంగా అదుపులోకి తీసుకుని రాత్రంతా మార్చి, మార్చి పోలీస్ స్టేషన్లకు తిప్పారు. ప్రజా సమస్యలపై నిలదీస్తున్న టీడీపీ నేతలను జైలుకు పంపాలి అనే ఏకైక ఉద్దేశ్యంతో, టీడీపీ నేతలపై హత్యాయత్నం, అట్రాసిటీ సెక్షన్ కింద కేసులు జైలు పాలు చేశారు. ఈ సందర్భంలోనే పార్టీనేతలపై పోలీస్ టార్చర్ ప్రయోగించారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద వ్యక్తి గతంగా కేసు పెట్టేందుకు అర్హత లేకపోయినా, క్రిస్టియన్ అయిన గన్నవరం సిఐ కనకారావుతో అట్రాసిటీ కేసు పెట్టించి చట్ట ఉల్లంఘనకు పాల్పడ్డారు. దీనిని బట్టి పోలీసు వ్యవస్థ ద్వారా తప్పుడు కేసులు ఏ స్థాయిలో పెడుతున్నారో అర్థం అవుతుంది.

గన్నవరం దాడులకు స్థానిక ఎమ్మెల్యే వ్యూహరచన చేయగా, ఆయన వ్యక్తిగత సహాయకుడు, సంకల్ప సిద్ధి స్కాంలో ప్రధాన నిందితుడు ఓరుపల్లి రంగా దాడుల్లో ముందున్నాడు. ప్రజల నుంచి రూ. 1100 కోట్లు అక్రమంగా వసూలు చేసి వారిని మోసం చేసిన సంకల్ప సిద్ధి స్కాంలో ఇతను నిందతుడు. ఈ మొత్తం ఘటనలో దాడులకు గురయ్యింది తెలుగుదేశం కార్యకర్తలు, ధ్వంసం అయింది తెలుగుదేశం పార్టీ కార్యాలయం, తగలబడిన కార్లు తెలుగుదేశం నేతలవి, బెదిరించి, భయబ్రాంతులను చేసింది తెలుగుదేశం నేతలనే, పోలీస్ టార్చర్ అనుభవించింది తెలుగుదేశం వారే, బాధితులూ తెలుగు దేశం వాళ్లే, కానీ పోలీసులు తప్పుడు ఆరోణలతో చివరకు జైల్లో పెట్టింది తెలుగుదేశం వాళ్లనే.

నియంతృత్వ ధోరణులకు నిలువెత్తు నిదర్శనమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డా? బి.ఆర్. అంబేద్కర్ ప్రసాదించిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి తన సొంత రాజ్యాంగాన్ని అమలు పరుస్తున్నాడు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వమే స్వార్థ ప్రయోజనాల కోసం శాంతి భద్రతల సమస్యలు సృష్టిస్తున్నది. దీనిలో కొంత మంది కళంకిత పోలీసు అధికారులు భాగస్వాములు కావడం విచారకరం. ఈ తరహా దాడులు, విధ్వంసాలతో ఈ ప్రభుత్వం ప్రజలను భయబ్రాంతులకు గురి చేయాలని చూస్తోంది. తద్వారా తమను ఎవరూ ఎదిరించ కూడదనే భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేస్తోంది.

ఈ ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాద విధానాన్ని విస్తృత పరచడం ద్వారా వచ్చే ఎన్నికల్లో ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలనేది వారి కుట్ర. సుదీర్ఘ చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ గాని, కార్యకర్తలు గాని, రాష్ట్రంలో ఉండే 5 కోట్ల ప్రజలు గాని వీటికి భయపడే పరిస్థితి ఉండదు. 40 ఏళ్లుగా పార్టీని ఆదరించిన ప్రజలను కాపాడుకోవడం కోసం, బాధ్యత కలిగిన నేతగా ప్రజలను చైతన్యపరిచి, ఈ రాష్ట్రాన్ని దుర్మార్గుల పీడ నుంచి కాపాడాల్సిన బాధ్యత నాపై ఉందని భావిస్తున్నాను.  ఇందుకోసం ఏ స్థాయి పోరాటానికి అయినా నేను సిద్ధంగా ఉన్నాను. ప్రస్తుతం రాష్ట్రంలో ధర్మానికి, అధర్మానికి, ప్రజాస్వామ్యానికి, నియంత పోకడలకు మధ్య యుద్ధం జరుగుతోంది. ప్రశ్నించే ప్రజలు, ప్రజా సంఘాలు, వారి పక్షాన పోరాడే ప్రతిపక్షాలు అణిచివేతకు గురైతే అంతిమంగా నష్టపోయేది సామాన్య ప్రజానీకమే. ఈ పోరాటంలో అందరం కలిసి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును కాపాడుకుందాం. సమిష్టి తిరుగుబాటుతో ప్రభుత్వ ఉగ్రవాదాన్ని ఎదుర్కొందాం. మన భవిష్యత్‌ని, మన బిడ్డల భవిష్యత్‌ని కాపాడుకుందాం.

ఇట్లు
మీ
**నారా చంద్రబాబు నాయుడు**



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం లో భాగమే గన్నవరం విధ్వంసం. హింస గెలిచినట్టు చరిత్రలో లేదు. వైసీపీ ఉగ్రవాదం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# చంద్రన్న చిటికేస్తే చాలు..



- వైసీపీ గూండాలకు లోకేష్ హెచ్చరిక
- ఏ కేసు పెడతారో పెట్టుకోండి
- ప్రజల పక్షాన పోరాడేందుకే వచ్చా
- ఎన్టీఆర్ నాకు ఈ ధైర్యం ఇచ్చారు

"చంద్రబాబునాయుడు ఒక చిటికేసి చెబితే చాలు టీడీపీ కార్యకర్తలు వైసీపీలో గూండాల పని పడతారు. మాకు పౌరుషం లేదనుకోవద్దు. రండి చూసుకుందాం. పోనీలెమ్మని ఓర్పు, సహనంతో ఉంటున్నాం. మా ఓర్పు, సహనాన్ని పరీక్షించకండి. టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన వారిని కట్ డ్రాయిర్ పై ఊరేగిస్తాను. దమ్ము, ధైర్యం ఉంటే నా వద్దకు రండి. ఇక్కడే నిలబడతాను". అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవాల్ విసిరారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం పాపానాయుడుపేటలో లోకేష్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కొంతమంది నలుపు తెలుపు కరపత్రాలు విసరటం పట్ల తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. బ్లాక్ అండ్ వైట్ పాంప్లెట్లు విసిరితే మాకేమీ కాదు. మాట్లాడేందుకు మాకు హక్కు ఉంది. నేను సిద్ధంగా ఉన్నాను. డీఎస్పీ మహా అయితే కేసు పెడతారు కదా పెట్టుకొండి. ఏ కేసు పెడతారో పెట్టుకొండి. తమాషాలాడకండి. అని హెచ్చరించారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖర్ రెడ్డి, జగన్, షర్మిల పాదయాత్ర చేసినా, మైక్ తీసేసుకోలేదన్నారు. అయితే నేడు తాను పాదయాత్ర చేస్తుంటే ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ఇది న్యాయమేనా? ప్రజలు ఒకసారి ఆలోచించాలి అని కోరారు. డిఎస్పీ డిస్టబ్ చేశారు. ప్రసంగాన్ని అడ్డుకోవడం పద్ధతి కాదని చెప్పారు. అడుగడుగునా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధరలు విపరీతంగా పెరిగాయి. డిఎస్సీ నోటిఫికెషన్ ఎప్పుడు వేస్తారని ఒక చెల్లి అడగడం జరిగింది. మరో

IIIలో

# ప్రజాస్వామ్యం సిగ్గుపడుతోంది!

మీ ఇంటి పైన ఎవరైనా దాడి చేస్తారు. ఇంట్లో వారిపై దౌర్జన్యం చేసి, ఆస్తి నష్టం కలిగిస్తారు. అప్పుడు మీ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ జరిపి నిందితులపై చర్య తీసుకుంటారు. ఇది సహజంగా జరిగే ప్రజాస్వామిక ప్రక్రియ. కానీ ఇప్పుడు ఎపిలో అందుకు విరుద్ధంగా జరుగుతుంది. మీ ఇంటి పై దాడికి వచ్చిన వారిపై మీరే హత్యాయత్నం చేసినట్టు కేసు నమోదవుతుంది. మీరు బాధితులు కాదు. నిందితులు. మీ మీద దాడికి తెగబడ్డా కిక్కురుమనకుండా నోరు మూసుకుని వుండాలి. అదేమని అడిగారా ఇక అంతే సంగతులు. మీ మీద హత్యాయత్నం కేసు నమోదవుతుంది. మీరు ప్రముఖులు అయితే చిత్రహింసలకు సైతం గురవుతారు. ఇది ప్రస్తుతం అధికార పార్టీ స్వీయ రూపొందిత ప్రక్రియ. నిన్న రఘురామ కృష్ణంరాజు నుంచి నేడు పట్టాభిరామ్ వరకు జరిగిన తంతు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోంది. రాష్ట్ర చరిత్రలోనే మున్నెన్నడూ లేనంతగా భయానక, అరాచక పరిస్థితులు నెలకొని వున్నాయి. రాష్ట్రంలో పరిస్థితులను ' ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం (స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం) గా మేధావులు. వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు అభివర్ణిస్తున్నారు. డాక్టర్

- బాధితులే నిందితులు
- కళ్లెదుటే దాడి జరుగుతున్నా నోరుమెదపలేని పోలీసులు
- నోరెత్తితే లాకప్పు, చిత్రహింసలు
- చంద్రబాబు, లోకేష్ పర్యటనలకూ అడుగడుగునా ఆటంకాలు
- యధేచ్ఛగా హక్కుల హననం
- ఎమర్జెన్సీని మించిన పరిస్థితులు

బి ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు బాహాటంగానే హననం అవుతున్నాయి. ఎన్నో సంఘటనలలో బాధితులే నిందితులు అవుతున్నారు. తమకు జరిగిన అన్యాయంపై కనీసం ఫిర్యాదు ఇచ్చేందుకు సైతం బాధితులు భయపడుతున్నారంటే పరిస్థితులు ఏవిధంగా వున్నాయో ఊహించుకోవచ్చు. గన్నవరంలో టిడిపి కార్యాలయంపై సైకో మూకలు దాడికి పాల్పడే సమయంలో, వారిని అదుపు చేయాల్సిన పోలీసులు, బ్రతిమలాడుతున్న తీరు ప్రజలంతా గమనించారు. ఇంతకంటే దారుణం ఇంకేముంటుంది. దేశ చరిత్రలోనే ఒక చీకటి ఘట్టంగా అందరూ పేర్కొనే ఎమర్జెన్సీ సమయంలోనూ ఈ విధమైన పరిస్థితులు లేవని మేధావులు అభిప్రాయ పడుతున్నారు. ఎమర్జెన్సీ సమయంలో భావ ప్రకటనా స్వేచ్ఛ మాత్రమే హరించుకు పోయింది. తమకు నచ్చని వారిని, రాజకీయ ప్రత్యర్ధులను జైళ్లకు పంపించేవారు. సైద్ధాంతిక వైరుధ్యం వున్న, ప్రజాజీవితంలో రాణిస్తున్న హేమాహేమీలైన నాయకులు నెలల తరబడి జైళ్లలో మగ్గిపోయారు. అనంతరం జరిగిన ఎన్నికలలో అప్పటి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంది. ప్రజాతీర్పు తో తుడిచిపెట్టుకు పోయింది. ప్రస్తుతం రాష్ట్రంలోనూ అంతకు మించిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధికారం అండ వుంటే చాలు, ఎంతకైనా బరి తెగించవచ్చు అనే రీతిలో సైకో మూకలు, అసాంఘిక శక్తులు యధేచ్ఛగా స్వైర విహారం చేస్తున్నాయి. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక రాజకీయ పార్టీ కేంద్ర కార్యాలయంపై పట్టపగలు రౌడీమూకలు దాడికి పాల్పడ్డాయి. దానిపై ఏడాది దాటినా చర్య తీసుకోక పోగా, ఆ దాడి సమయంలో అక్కడకు వెళ్లిన ఒక పోలీసు అధికారిని ఫిర్యాదు పై కేసు నమోదు చేయటం అధికార బరితెగింపుకు పరాకాష్ట అని చెప్పవచ్చు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో నే గాక, దేశంలోనే సీనియర్

IIIలో




ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రాస్తే పెయింటర్‌నైన నన్నుకూడా లోపలేస్తారు సార్!

# 'నరేగా'తో వ్యవసాయరంగం అనుసంధానం

- కేంద్రాన్ని ఒప్పించి అమలుచేస్తామన్న లోకేష్

- జగన్ హాలిడే సిఎం
- అన్నదాత సుఖీభవ పథకం పునరుద్ధరిస్తాం
- పెరిగిన జిఎస్టీ భారంపై అసెంబ్లిలో పోరాడుతాం
- రైతులకు అండగా టిడిపి
- రైతులతో ముఖాముఖీలో లోకేష్ హామీ



రానున్న రోజుల్లో వ్యవసాయరంగాన్ని ఉపాధి హామీతో అనుసంధానం చేసి రైతాంగాన్ని అన్నివిధాల ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఈమేరకు కేంద్రాన్ని ఒప్పించి నరేగాకు అనుసంధానం చేస్తామన్నారు. యువగళం

IIIలో

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 24వ రోజు
## 22-02-2023

**జీలపాలెం, రేణిగుంట మండలం, శ్రీకాళహస్తి నియోజకవర్గం (తిరుపతి జిల్లా).**

**70లక్షల మంది పసుపు సైన్యం కన్నెర్రజేస్తే తట్టుకోగలవా జగన్ రెడ్డీ?!**

ఈరోజు ఏర్పేడు మండలం కోబాక నుంచి పాదయాత్ర ప్రారంభించాను. జగన్ రెడ్డి తొత్తులుగా మారిన కొందరు పోలీసులు అడుగడుగునా నా పాదయాత్రను ఆటంకపర్చే ప్రయత్నం చేశారు. పాపానాయుడుపేటలో పోలీసుల సహకారంతో 20 మంది వైసిపి పేటిఎం బ్యాచ్ రాళ్లు, మారణాయుధాలతో నాపై దాడిచేసేందుకు కుట్రపన్నాయి. మా కార్యకర్తలు ఈ విషయాన్ని పసిగట్టే సరికి పోలీసులు వైసిపి గూండాలను అక్కడ ఉన్న స్కూలు లోపలకు పంపి వారిని ఒక గదిలో దాచిపెట్టారు. పోలీసులు, వైసిపి పేటిఎం బ్యాచ్ కు నేను చెప్పేది ఒక్కటే. మా సహనానికి కూడా హద్దు ఉంటుంది. తెలుగుదేశం పార్టీకి 70లక్షలమంది క్రమశిక్షణగల పసుపు సైనికుల బలం ఉంది. మా అధినేత చిటికె వేస్తే వాళ్ల ఆగ్రహాన్ని మీరు తట్టుకోలేరు. అనపర్తిలో వేలాదిమంది పోలీసులతో చంద్రబాబు సభను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఏం చేయగలిగారు?

మడిబాకలో రైతులతో సమావేశమయ్యాను. శంకరనాయుడు అనే రైతన్న తమ గోడు విన్నిస్తూ... కేంద్రం ప్రకటించిన మద్దతు ధరను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం రూ.300తక్కువ ఇస్తోంది. జిఎస్టీ పెంచడంతో పురుగుమందులు, ఎరువుల ధరలు పెరిగాయని చెప్పాడు. రేణిగుంటకు చెందిన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... టీడీపీ పాలనలో పొటాష్ ఎరువు రూ.350 ఉంటే నేడు రూ.1,700 ఉంది. డీఏపీ ధరలు కూడా రెట్టింపయ్యాయని వాపోయాడు. రంగయ్యనాయుడు మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చాక షుగర్ ఫ్యాక్టరీలు మూసేయడం వల్ల మాకు పంట రవాణాకు ఇబ్బందిగా ఉంది. పంటకు గిట్టుబాటు ధర రావడం లేదని ఆవేదన చెందాడు. అన్నదాత సుఖంగా ఉంటేనే ఏ రాజ్యమైనా సుభిక్షంగా ఉంటుంది. తన రక్తాన్ని స్వేదంగా మార్చి మనందరి ఆకలితీరుస్తున్న రైతన్న కన్నెర్రజేస్తే ఆ ఆగ్రహజ్వాలల్లో మాడి మసైపోతావ్ జాగ్రత్త జగన్మోసపురెడ్డీ!

మోదుగులపాలెం స్వర్ణముఖి నదిలో కాజ్ వే వద్ద ఎటువంటి అనుమతులు లేకపోయినా మహానటుడు బియ్యపురెడ్డి పొక్లెయినర్లతో యథేచ్ఛగా సాగిస్తున్న ఇసుక అక్రమ తవ్వకాలను కళ్లారా చూశాను. ప్రతి రోజూ 300 టిప్పర్లు ఇసుకను ఇక్కడి నుంచి పొరుగు రాష్ట్రాలకు తరలిస్తూ అడ్డగోలుగా దోచుకుంటున్నారు. అక్రమ ఇసుక రవాణా కారణంగా లోలెవల్ కాజ్ వే పూర్తిగా దెబ్బతిందని, ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవాలని ఎన్ని సార్లు ఆందోళన చేసినా అధికారులు పట్టించుకోవడంలేదని, పైగా గట్టిగా ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారంటూ స్థానికులు నా వద్ద ఆవేదన చెందారు. నీ సామంతురాజు అవినీతి కారణంగా గత ఏడాది నీ సొంత ఇలాకాలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 42మంది నిండుప్రాణాలు పోయాయి. మీ అవినీతి దాహానికి ఇంకా ఎంతమంది అమాయకుల ప్రాణాలను బలిగొంటారు ముఖ్యమంత్రీ? చివరగా ఏర్పేడు మండలం వికృతమాల వద్ద నేను ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా ఉన్నపుడు తీసుకొచ్చిన టిసిఎల్ కంపెనీని చూశాను. అన్నా... మీ కృషివల్లే మేమంతా ఇక్కడ ఉద్యోగాలు చేస్తున్నామని అక్కడ పనిచేస్తున్న యువకులు నాతో అన్నపుడు నా కళ్లు చెమర్చాయి. రూ. 2,200 కోట్ల పెట్టుబడితో 8,000 మందికి ఉద్యోగాలు కల్పించే టిసిఎల్ కంపెనీని రాష్ట్రానికి తీసుకురావడానికి ఎంత కష్టపడ్డానో నాకు తెలుసు... నేను నాటిన ఓ చెట్టు ఈరోజు వేలమందికి నీడనిస్తున్నందుకు నేను గర్వపడుతున్నాను.

ఉన్న కంపెనీలను జె-ట్యాక్స్ కోసం వేధించి పొరుగు రాష్ట్రాలకే తరిమేసే జగన్ అండ్ కో బ్యాచ్ కి నిరుద్యోగ యువత పడే ఇబ్బందులు ఎలా తెలుస్తాయి?

Yours
Nara Lokesh

## యువగళం
## పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం
329.1 కి.మీ.

25వ రోజు షెడ్యూల్(23-2-2023)
శ్రీకాళహస్తి నియోజకవర్గం

ఉదయం

8.00: జీలపాలెం (రేణిగుంట మండలం) క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.

9.30: గాజులమాండ్యంలో ఎస్టీ సామాజికవర్గీయులతో భేటీ.

12.30: రేణిగుంట వై-కన్వెన్షన్ హాలులో ఆర్ఎంపి డాక్టర్లతో సమావేశం.

1.15: రేణిగుంట వై-కన్వెన్షన్ హాలు ఆవరణలో భోజన విరామం.

సాయంత్రం

2.15: వై.కన్వెన్షన్ హాలులో యాదవ సామాజికవర్గీయులతో ముఖాముఖి.

3.30: రేణిగుంట బస్టాండు వద్ద షాప్ కీపర్స్ తో సమావేశం

6.10: తిరుపతి అంకురా హాస్పటల్ సమీపాన విడిది కేంద్రంలో బస.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## టిడిపి వస్తేనే రైతుకు మంచిరోజులు
-నారా లోకేష్



టిడిపి అధికారంలోకి వచ్చినప్పుడే రైతులకు మళ్ళీ మంచిరోజులు వస్తాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. రైతులకు పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయని, అయితే గిట్టుబాటు ధరలు రావటం లేదని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం కుక్కలవారి కండ్రికలో లోకేశ్వరికయ్యల లోకి దిగి రైతులతో మాట్లాడారు. జగన్ పాదయాత్ర సమయంలో రూ. 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని లోకేష్ విమర్శించారు. టిడిపి హయాంలో ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు ఏ పంటలు వేసుకోవాలో సూచనలు చేశామన్నారు. ఇప్పుడు ఆ విధానమే లేదన్నారు. అంతకు ముందు రైతులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. తమ వద్ద ధాన్యం కొనుగోలు చేయటం లేదని, ఒకవేళ కొన్నా డబ్బు ఇస్తారన్న నమ్మకం లేదని, రైతుభరోసా కేంద్రాలలోనూ వారికి నచ్చిన వారికే విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారని, ఈ క్రాప్ నమోదు లేదని, పరిహారం అందటం లేదని వారు లోకేష్ కు వివరించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించి టిడిపి ప్రభుత్వం ఏర్పడగానే రైతు సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వగలమని భరోసా ఇచ్చారు.



## బాధలు పోవాలంటే .. బాబు రావాలి
- నారా లోకేష్ వెల్లడి

టిడిపి ప్రవేశ పెట్టిన 120 సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. అన్నీ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ప్రజల బాధలు సమసి పోతాయని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం సదాశివపురం, మోదుగులపాడు లో స్థానికులతో లోకేష్ మాటామంతీ జరిపారు. పోలీసుల ర్పవర్తన రోజురోజుకూ వింతగామారుతోందన్నారు. ప్రజల్ని చూడటానికి తాను స్టూలు పైకెక్కితే దానిని కూడా లాగేస్తున్నారని చెప్పారు. మైకుతో మాట్లాడకపోయినా అడ్డుకుంటున్నారని తెలిపారు. మీరు అడ్డుకోవలసింది నన్ను కాదు, రేపిస్టులు, హత్యలు చేసే వాళ్ళను అని పోలీసులనుద్దేశించి లోకేష్ వ్యాఖ్యానించారు. తాను ఎక్కడి వెళితే అక్కడకు వచ్చే పోలీసులు అత్యాచారాలు చేసేవారి దగ్గరకు ఎందుకు వెళ్లరని ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు 45 యేళ్లకే పెన్షన్ ఇస్తానని జగన్ మోసం చేశాడని విమర్శించారు. విద్యార్థులకు సక్రమంగా ఫీజు రీయింబర్స్ మెంట్ చేయటం లేదన్నారు. కార్మికులకు పని దొరకటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఇచ్చిన తన స్వరాన్ని ఎవరూ నొక్కేయలేరని చెప్పారు. జగన్ అరాచకాలకు భయపడేది లేదని, తానేమీ పరదాలు కట్టుకొని రావటం లేదని తెలిపారు. పోలీసులపై వత్తిడి పెంచటం వల్ల, వారంతా ఇక్కడ తమను ఇబ్బంది పెడుతున్నారన్నారు. బాబాయిని చంపిన కేసులో, అక్రమాస్తుల కేసులో సిబిఐ జగన్ ను పిలుస్తోందని, జైలుకు పోవటం ఖాయమని చెప్పారు.

చైతన్యరథం

# 'నరేగా'తో వ్యవసాయరంగం అనుసంధానం

(మొదటిపేజి తరువాయి)

పాదయాత్రలో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గం మడిబాక, రాజుల కండ్రిక గ్రామాల రైతులతో లోకేష్ ముఖాముఖి మాట్లాడారు. రైతులను ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తుందన్నారు. జగన్ ఒక హాలిడే సిఎం. అధికారంలోకి వచ్చిన నాటినుంచి క్రాప్ హాలిడే, పవర్ హాలిడే, ఆక్వా హాలిడే అని ఎద్దేవా చేశారు. స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి జగన్ రైతులను మోసం చేశారని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క రైతుపై సగటున రూ.250 లక్షల అప్పుభారం మోపారన్నారు.

రైతుల ఆత్మహత్యలలో ఆంధ్రప్రదేశ్ మూడవస్థానంలో వుండటం సిఎం చేతకానితనం కారణంగానేనన్నారు. చంద్రబాబు హయాంలో రైతులకు కల్పించిన గిట్టుబాటు ధర, పంటనష్టం భీమా, జగన్ అధికరంలోకి రాగానే రద్దుచేశారని విమర్శించారు. రైతులు పండించే పంటకు గిట్టుబాటుధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలుచేయాలని డిమాండ్ చేశారు. జగన్ అధికారంలోకి వచ్చాక గంజాయి పండించేవారికి మాత్రమే గిట్టుబాటు ధరలు అందిస్తున్నారని విమర్శించారు. రైతు భరోసా క్రింద ఒక్కొక్క రైతుకు రూ. 13,500 ఇస్తానని చెప్పి రూ.7,500 మాత్రమే ఇస్తున్నారని, దీనివల్ల ఒక్కొక్క రైతుకు రూ.30 వేలు టోపీ పెట్టారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో అమలయిన అన్నదాత సుఖీభవ పథకం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరిందన్నారు.

టిడిపి అధికారంలోకి రాగానే దానిని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఆర్బీకే కేంద్రాలు అనేవి ఒక పనికిమాలిన పథకం అని విమర్శించారు. పురుగుమందులు, ఎరువులపై జగన్ సర్కార్ పెంచిన జిఎస్టీ భారంపై రానున్న అసెంబ్లి సమావేశాలలో పోరాడనున్నట్టు చెప్పారు. పెట్రోలు, డీజిలు పై వేసిన పన్నులు, పెరిగిన ఎరువులు, పురుగుమందుల కారణంగా రైతులకు పెట్టుబడులు పెరిగాయని లోకేష్ పేర్కొన్నారు.

చంద్రబాబు హయాంలో చిత్తూరు జిల్లాలో నాలుగు చక్కెర కర్మాగారాలు పనిచేసేవన్నారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ 6 ఫ్యాక్టరీలను నడిపిస్తామని హామీ ఇచ్చి, ఒక్క ఫ్యాక్టరీని మాత్రమే తెరిపించడాని చెప్పారు. అటువంటి వ్యక్తిని దద్దమ్మ అనాలా, చేతకాని వ్యక్తి అనాలా? అని ఆయన ప్రశ్నించారు. రైతులకు గిట్టుబాటు ధర కోసం తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుంది. సమస్యలపై రైతులు జగన్ సర్కార్ తో పోరాడండి, మీకు అండగా మేము వుంటాం అని భరోసా ఇచ్చారు.

**ఆసక్తికర సంఘటన**

రైతులతో లోకేష్ మాట్లాడే సందర్భంలో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ప్యాంటు వేసుకున్న ఒక రైతు సమస్యలు చెబుతున్న సందర్భంలో లోకేష్ ఆ రైతును ఉద్దేశించి "మిమ్మల్ని పేటిఎం గ్యాంగ్ ట్రోలింగ్ చేస్తుంది. రైతులు ప్యాంట్లు వేసుకోవడం వైసిపి వారికి ఇష్టం ఉండదు. మహిళలు పసుపు చీర కట్టుకున్నా పెయిడ్ ఆర్టిస్టులు అంటూ పేటీఎం గ్యాంగ్ ట్రోల్ చేస్తుంది అన్నారు. అందుకా రైతు బదులిస్తూ "పర్వాలేదు నేను వ్యవసాయం చేసే రైతుని ఏమి ట్రోల్ చేస్తారో చెయ్యనివ్వండి నేను రైతు సమస్యల గురించి మాట్లాడి తీరుతా" అని చెప్పారు.

దేశంలో రాహుల్ గాంధీ తరువాత అతి ఎక్కువ ట్రోలింగ్‌కి గురి అయ్యింది నేనే. వాళ్ళు ఎంత ట్రోల్ చేస్తే నేను అంత బలపడుతున్నా. నేను లక్ష కోట్లు ప్రజాధనం దోచ్చి జైలుకి వెళ్ళలేదు. పదో తరగతి ప్రశ్నా పత్రాలు దొంగలించలేదు. 16 నెలలు జైలుకి వెళ్ళలేదు. అని లోకేష్ వెల్లడించారు. నేను ప్రజా సమస్యలపై పోరాడేందుకు ప్రజల్లోకి వచ్చి పాదయాత్ర చేస్తున్నా అని పేర్కొన్నారు.

# చంద్రన్న చిటికేస్తే చాలు..

(మొదటిపేజి తరువాయి)

పక్క కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మీ తరపున ప్రభుత్వంతో పోరాడడానికి నేనొచ్చాను. అధికారులు, ప్రజలతో మాట్లాడనివ్వకుండా నా గొంతు నొక్కాలని చూస్తున్నారు. మైక్ పట్టుకొని మాట్లాడటంలేదుకదా? మీ సమస్యలు తెలుసుకోవడానికి వస్తే చూడండి ఎలా బిహేవ్ చేస్తున్నారో? ఎమిటీ ఈ అరాచకం. అని ప్రశ్నించారు. వైసీపీవారు 20 మంది రాళ్ళు తీసుకొని దాడి చేయడానికి కత్తులు, రాళ్లతో సిద్ధంగా వున్నా, కేసులు లేవు. లోకేష్ మాత్రం స్టూల్ ఎక్కి మాట్లాడితే కేసులు పెడుతున్నారన్నారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపై దాడి చేసి ధ్వంసం చేస్తే కేసు లేదన్నారు. రేపొచ్చేది మా ప్రభుత్వమే. పోస్టింగులు ఇచ్చేది నేనే అని గుర్తు పెట్టుకోవాలన్నారు. పాలిచ్చే ఆవు వెళ్లి, తన్నే దున్నపోతు వచ్చిందని అందరూ బాధపడుతున్నారన్నారు. ప్రజలకు అడుగడుగునా భాధలు తప్ప సుఖ సంతోషాలు లేవు. అన్నీ సమస్యలే. ఈ బాధలన్నీ పోవాలంటే బాబు రావాలి అని అన్నారు. సౌండ్, మైక్ లాక్కున్నారు. స్టూల్ లాక్కున్నా తమ్ముడి భుజంపై ఎక్కి మాట్లాడుతాను. లేదంటే ఆ మిద్దె ఎక్కుతాను అని చెప్పారు. ఈ గొంతు ఆగదు. విశ్వ విఖ్యాత నటసార్వభౌమ ఎన్టీరామారావు నాకు ఈ ధైర్యాన్ని ఇచ్చారు. నా ఒంట్లో శక్తి ఉన్నంతవరకు మీ తరపున పోరాడుతూనే ఉంటాను అని వెల్లడించారు. కనీసం మైక్ ఇవ్వడానికి డీఎస్పీ భయపడుతున్నాడు. ఈ విషయాన్ని తల్లి, చెల్లి ఆలోచించాలని కోరారు. దీన్ని బట్టి జగన్ ఎంత పిరికివాడో అర్థమౌతోందన్నారు. జగన్ మనిషైతే, రాయలసీమ పౌరుషం ఉంటే పోరాటానికి రమ్మని చెప్పండి. మైక్ ఇస్తాను మాట్లాడు ఏం మాట్లాడతావో మాట్లాడు అందుకు నేను సమాధానం చెప్తానవాలిగానీ మైక్ లాక్కోవడమేంటి? అని ప్రశ్నిందారు. ప్యాలెస్ పిల్లిలాగ దాక్కోవడమేంటి? ఇక్కడి బడాచోర్ ఎమ్మెల్యే చేసేవన్నీ బయటికి రాబడతాను అని వెల్లడించారు. ఇసుక దొంగలను బయటికి లాగుతానన్నారు. ఇసుక రీచ్ లో అక్రమంగా ఇసుక తరలి వెళ్తున్నా కేసెందుకు పెట్టడంలేదని డీఎస్పీని ప్రశ్నిస్తున్నాను. దమ్ము, ధైర్యంతో నేను మీ కోసం నిలబడతాను. ఏం చేస్తారో చేసుకొండి. జగన్ సహకరిస్తే పాదయాత, లేకుంటే దండయాత్ర అని హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యం సిగ్గుపడుతోంది!

(మొదటిపేజి తరువాయి)

రాజకీయవేత్త అయిన చంద్రబాబును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎంతోమంది గౌరవిస్తారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా, ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా పని చేసిన చంద్రబాబుకు కేంద్రప్రభుత్వం జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా ఇబ్బందులు పెడుతోంది. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని ఇంటి నుంచి బయటకు రాకుండా గేటును తాళ్లతో కట్టివేయటం, ప్రజలలోకి వెళ్లనీయకుండా నిరోధించే ప్రయత్నం చేయటం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రధాన ప్రతిపక్ష నాయకుని నిలువరించేందుకు ఏకంగా పోలీసులే రోడ్డుపై భైఠాయించటం, వాహనాలు అడ్డుగా పెట్టడం, విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో, మైకు లాక్కునేందుకు ప్రయత్నించటం వంటి ఘటనలు ప్రభుత్వ దమననీతిని ప్రస్ఫుటం చేస్తున్నాయి. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలే. ప్రజలతో మాట్లాడేందుకు వీలు లేకుండా మైకు లాక్కోవటం, ప్రచార వాహనాన్ని సీజ్ చేయటం, చివరకు ప్రజలను చూసేందుకు అనువుగా స్టూలు పైకెక్కితే దానిని సైతం తీసుకోవటం వంటి సంఘటనలు భావప్రకటనా స్వేచ్ఛకు బంధనం వేయటమే.

**తిరుగుబాటు సంకేతాలు**

రాష్ట్రంలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న వివిధ సంఘటనలలో ప్రజలలో తిరుగుబాటు మొదలైన సంకేతాలు కన్పిస్తున్నాయి. టిడిపి శ్రేణులు సైతం ప్రతిఘటిస్తున్నాయి. అనపర్తిలో చంద్రబాబును నిలువరించినప్పుడు, టిడిపి శ్రేణులు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి సామాన్య ప్రజానీకానికి సైతం ఎంతో భరోసా ఇచ్చింది. చంద్రబాబు వంటి నాయకుడు తమకోసం చిమ్మ చీకటిలో ఏడు కిలోమీటర్లకు పైగా నడచి వచ్చిన తీరు సామాన్య ప్రజానీకంలో బలంగా నాటుకు పోయింది. అధికార పార్టీ అండదండలతో రౌడీలు, గూండాలు రెచ్చిపోతే వారికి గుణపాఠం టిడిపి శ్రేణులతో పాటు సామాన్య ప్రజలు సైతం సిద్ధంగా వున్న వాతావరణం కనిపిస్తోంది. అధికారయంత్రాంగం సైతం తాము ప్రభుత్వ పెద్దలకు కాకుండా ప్రజలకే జవాబుదారీ అన్న దిశగా నిబద్ధతతో వ్యవహరించాల్సిన అవసరముంది.





శాసనమండలి ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలుకు ప్రదర్శనగా వెళ్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీమంత్రి కొండ్రు మురళీమోహన్, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎ ఎస్ రామకృష్ణ తదితరులు

## టిడిపి కార్యకర్తల అప్రమత్తతతో
# తోకముడిచిన ఆకురౌడీలు

● యువగళాన్ని అడ్డుకునేందుకు వైసిపి పేటిఎం బ్యాచ్ కుట్ర ● పాపానాయుడుపేట స్కూలు వద్ద రాళ్లదాడికి సిద్ధమైన గూండాలు



ప్రజలు నీరాజనాలు పలికారు. కోబాకలోని విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్రం జనం అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ హారతులిస్తూ ఘనస్వాగతం పలికారు. పాత వీరాపురం, కొత్తవీరాపురంలో లోకేశ్‌ను పూలమాలలతో ఘనంగా సత్కరించారు.
మోదుగులపాలెంలో స్థానికులతో మాట్లాడేందుకు ప్రయత్నించిన లోకేష్ ను పోలీసులు అడ్డుకున్నారు. ఆయన నిలబడిన స్టూల్ ను కూడా లాగేసుకునే ప్రయత్నం చేశారు. ప్రజల ఆశీస్సులతో విజయవంతంగా సాగుతున్న యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు వైసిపి పేటిఎం బ్యాచ్ పోలీసులతో కలిసి తమ ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉంది. బుధవారం యువగళం పాదయాత్ర రేణిగుంట మండలం పాపానాయుడుపేట చేరుకునే సరికి వందలాది



గ్రామస్తులు యువనేతకు నీరాజనాలు పలికారు. కందాడ వద్ద స్వాగతం నారా లోకేష్ అంటూ బంతిపూలతో అలంకరించి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గోవిందవరంలో గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికారు. పాపానాయుడుపేటలో పూలవర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చుతూ అభిమానులు, కార్యకర్తలు కేరింతలు కొట్టారు. ఏవిధంగానైనా పాదయాత్రను అడ్డుకోవాలని భావించి 10మంది వైసిపి పేటిఎం బ్యాచ్ గ్రామంలోని స్కూలు వద్ద గులకరాళ్లతో నక్కి ఉన్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన టిడిపి కార్యకర్తలు వారిని ప్రతిఘటించి తరిమికొట్టారు. విషయం ముందే తెలిసినా చోద్యం చూస్తున్న పోలీసులు టిడిపి కార్యకర్తలు వారిని గుర్తించగానే స్కూలులోకి తీసుకెళ్లి ఒక రూమ్ లో పెట్టి వారికి రక్షణగా నిలచారు.

**టిసిఎల్ కంపెనీ ఎదుట లోకేష్ సెల్ఫీ!**

ఏర్పేడు మండలం... వికృతమాల వద్ద టిసిఎల్ కంపెనీ మాట్లాడారు. రూ. 2,200 కోట్ల పెట్టుబడితో, 8000 మందికి ఉద్యోగాలు కల్పించే టిసిఎల్ కంపెనీని నేను తీసుకొచ్చాను. ఈ కంపెనీ ని రాష్ట్రానికి తీసుకురావడానికి పడిన కష్టం ఎంటో నాకు తెలుసు...దాని విలువ ఎంటో నాకు తెలుసు. కంపెనీలు పక్క రాష్ట్రానికి తరిమేసే జగన్ కు నిరుద్యోగ యువత పడే ఇబ్బందులు ఏం తెలుసు? నాలా ధైర్యంగా ఒక్క కంపెనీ ముందు నిలబడి ఒక్క ఉద్యోగం తీసుకొచ్చా అని చెప్పే దమ్ము నీకుందా జగన్ రెడ్డీ అంటూ లోకేష్ సూటిగా ప్రశ్నించారు.

**జగన్ ఆగడాలు శృతిమించాయి!**



సదాశివపురంలో స్థానికులతో లోకేశ్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ... సీఎం జగన్ వికృత చేష్టలకు భయపడను, నేను మాట్లాడకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు, అత్యాచారాలు, హత్యలు చేసేవాళ్లను అడ్డుకోకుండా.. పోలీసులు నన్ను అడ్డుకోవడమేమిటని ప్రశ్నించారు. జగన్ ఆగడాలు శృతిమించాయి... తాను శాంతియుతంగా గాంధేయమార్గంలో పాదయాత్ర చేస్తుంటే జగన్ అడ్డుకుంటున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అన్ని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోయాయి, ప్రజల తరపున పోరాడుతుంటే జగన్ మా గొంతు నొక్కుతున్నాడని అన్నారు. బాబు రావాలి.. బాధలు పోవాలి, చంద్రబాబు అధికారంలో ఉంటే సమస్యలే ఉండవు. చంద్రబాబును చూస్తే కంపెనీలు గుర్తొస్తాయి, జగన్ ను చూస్తే జైలు గుర్తొస్తుందని చెప్పారు.



**రోజురోజుకు పోలీసుల వింతప్రవర్తన**

పోలీసుల ప్రవర్తన రోజురోజుకూ వింతగా మారుతోంది. నేను ప్రజల్ని చూడటానికి స్టూలు ఎక్కితే దాన్ని కూడా అడ్డుకోవాల్సింది నన్ను కాదు రేపిస్టులను, హత్యలు చేసేవాళ్లను అడ్డుకోండి. లోకేష్ ఎక్కడికి వస్తే పోలీసులు అక్కడికి వస్తారు..కానీ అత్యాచారాలు చేసిన వాళ్ల దగ్గరకు మాత్రం వెళ్లి పట్టుకోరు.

**ఎస్సీ,ఎస్టీ, బిసిలను మోసగించిన జగన్**



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని జగన్ రెడ్డి మోసం చేశాడు. విద్యార్థులకు సరిగ్గా ఫీజు రీయింబర్స్ మెంట్ లేదు. కార్మికులకు పని దొరకడం లేదు. నా స్వరం ఎన్టీఆర్ ఇచ్చింది..దాన్ని నొక్కేయలేరు. జగన్ అరాచకాలకు నేను భయపడను. నేను పరదాలు కట్టుకుని ప్రజల్లోకి రావడం లేదు. రైతులు, రాష్ట్ర ప్రజలు బాగుండాలంటే చంద్రబాబు రావాలి. అందుకే బాబు రావాలి..బాధలు పోవాలి అని అంటున్నారు. టీడీపీ ప్రవేశపెట్టిన 120 సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని చెప్పారు.

లోకేష్ పాదయాత్రలో వ్యక్తమైన అభిప్రాయాలు:

**వరి సాగులో ఈ ఏడాది రూ.1.6లక్షల నష్టం**

**-రామచంద్రరాజు, సదాశివపురం**

నేను 8.5ఎకరాల్లో వరి నాటాను. మొత్తం 1.6లక్షల నష్టం వచ్చింది. వడ్లు కొనడం లేదు..కొన్నా డబ్బులిస్తారని నమ్మకం లేదు. రైతు భరోసా కేంద్రాల్లో నచ్చిన వారికి ఫోన్లు చేసి విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారు. చంద్రబాబు ఉన్నప్పుడు తప్ప ఈ ప్రభుత్వం వచ్చాక వడ్లు అమ్మలేదు వరి కోతకు కూలీలు రాకపోవడం వల్ల మిషన్లతో కోయిస్తున్నాం. గంటకు రెండు వేలు మిషన్లకు తీసుకుంటున్నారు.

**అగ్గి తెగులుతో 3 ఎకరాల వరి పంట నష్టం**

**-ఎమ్. నాగరత్నం, కందాడ**

మూడు ఎకరాలల్లో వరి నాటాను. అగ్గి తెగులుతో మాడిపోయింది. పరిహారం కోసం ఎన్ని సార్లు తిరిగినా ప్రయోజనం లేదు. రూ.70 వేల పెట్టుబడి పెట్టా. రైతు బతకాలా.. వ్యవసాయాన్ని వదిలేయాలా?

## వైసీపీ గూండాలతో పోలీసులు కుమ్మక్కు

టీడీపీ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రను అధికార పార్టీ అడుగడుగునా అడ్డుకుంటుందని, ఏర్పేడు మండలం, మర్రిమంద గ్రామంలో వైసీపీ గుండాలు రాళ్ల దాడి చేయడాన్నిటీడీపీ యువనాయకుడు బోజ్జల సుధీర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ గూండాలు యువగళం పాదయాత్రపై రాళ్లదాడికి పాల్పడ్డారని.. టీడీపీ కార్యకర్తలు అప్రమత్తమై ప్రతిఘటించడంతో పోలీసులే వైసీపీ గూండాలను పాఠశాల భవనంలో దాచిపెట్టడం దారుణమన్నారు. తమపై దాడికి యత్నించిన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని.. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ దిగజారి ప్రవర్తించలేదు. మా కార్యకర్తల్ని, నాయకుల్ని వైసీపీ నేతలు ఎంత కవ్వించినా పార్టీ అధినాయకుడి అదేశాల మేరకు శాంతియుతంగా ఉంటున్నాం. అంతే కానీ చేతగానీ వాళ్లం కాదు. మాపై దాడులకు పాల్పడితే చూస్తూ



ఊరుకునేది లేదు. టీడీపీ శ్రేణుల్ని రెచ్చగొడితే జరిగే పరిణామాలకు పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా పని చేయడం మానుకోవాలి. అందరి పేర్లు రాసుకుంటున్నాం. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం. శ్రీకాళహస్తిలో వైసీపీ ఎమ్మెల్యే చేస్తున్న ప్రతి అరాచకానికి లెక్కకట్టి బదులు తీర్చుకుంటాం. టీడీపీ హయాంలో శ్రీకాళహస్తి అన్ని విధాలుగా అభివృద్ధి సాధించింది. అనేక కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు... వేలాది మందికి ఉపాధి కల్పించిన ఘనత టీడీపీది. కానీ నేడు నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అనేక అరాచకాలకు పాల్పడుతున్నారు. దోచుకోవడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారు. జగన్ రెడ్డిని చూసుకుని ఎగిరెగిరిపడుతున్న ఎమ్మెల్యేకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్మోహన్ రెడ్డిపై డీజీపీకి అమితమైన ప్రేమాభిమానాలుంటే, ఆయన ఉద్యోగానికి రాజీనామా చేసి, వైసీపీ కండువా కప్పుకుంటే మంచిది. తలపై మూడు సింహాలను పెట్టుకొని గూండాలను ప్రోత్సహిస్తున్నారు.

– పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే

# నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన డాక్టర్ చిరంజీవిరావు








ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్ పత్రాలను బుధవారం దాఖలు చేస్తున్న డాక్టర్ వేపాడ చిరంజీవిరావు .

# నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన కంచర్ల శ్రీకాంత్







చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల టిడిపి తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ బుధవారం నామినేషన్ పత్రాలను చిత్తూరు కలెక్టర్ ఆఫీస్‌లో దాఖలు చేశారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## మంగళగిరిలో వనయూ జూట్ బ్యాగ్ తయారీ యూనిట్ ప్రారంభం



మంగళగిరి పట్టణంలోని వీనస్ కేఫ్ వెనుక ఆరుద్ర కాంప్లెక్స్ నందు వనయూ జ్యూట్ బ్యాగ్ తయారి యూనిట్ ను మంగళవారం ఎన్నారై వేమూరి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో స్త్రీ శక్తి పథకం ద్వార కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయటం మంచి పరిణామ మన్నారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా జూట్ బ్యాగుల తయారీ ద్వార స్వయం ఉపాధితో పాటు ఆర్ధికంగా ముందడుగు వేయవచ్చాన్నారు. ప్లాస్టిక్ , కాటన్ కన్న మిన్నగా జూట్ ఉపయుక్తకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్నారై రాజశేఖర్, ట్రినర్ కె స్వప్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీ దేవి, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి పాల్గొన్నారు.

## పార్టీకి మీలాంటి వారి సేవలు అవసరం



పార్టీకి మీ లాంటి వారి సేవలు చాలా అవసరమని, అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని, పార్టీకి మరిన్ని సేవలు అందించాలని ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షుడిని యువనేత లోకేష్ పరామర్శించారు. ప్రజా సమస్యలే అజెండాగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బుధవారం ఉదయం ఏర్పేడు మండల పరిధిలోని కోబాకు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స తీసుకుంటున్న మండల టీడీపీ అధ్యక్షులు నైనూరు పొన్నారావును పరామర్శించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మీలాంటి సీనియర్ నాయకులు పార్టీకి చాలా అవసరమని, పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని పొన్నారావుకు యువనేత సూచించారు. నారా లోకేష్ తనను పరామర్శించడానికి రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని పొన్నారావు అన్నారు.అనంతరం శాలువాతో సత్కరించి ఆశీస్సులు అందజేశారు.

## పైశాచిక ఆనందం కోసమే హింసాకాండ : మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర

జగన్ రెడ్డి పైశాచిక ఆనందంకోసమే, వల్లభనేని వంశీ అతని గూండాలు టీడీపీ నేత పట్టాభిని శారీరకంగా హింసించారని, పట్టాభి.ఇతర టీడీపీ నేతలపై తప్పుడుకేసులు పెట్టిన పోలీస్ అధికారు లంతా భవిష్యత్‌లో చేసిందానికి పదింతల మూల్యం చెల్లించుకుంటారని, గన్నవరం విధ్వంసకాండపై తాడేపల్లి గుమాస్తా సజ్జల వక్రభాష్యలు చెబుతూ, సిగ్గు లేకుండా ప్రతిపక్షానికి శ్రీరంగనీతులు చెబుతున్నాడని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. గన్నవరం విధ్వంసకాండపై ప్రతిపక్షనేత ప్రజలకు లేఖరాస్తే, సజ్జలకు ఎందుకు నొప్పి? "గన్నవరం విధ్వంస కాండపై టీడీపీఅధినేత చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు బహిరంగలేఖ రాస్తే, సకలశాఖల మంత్రి సజ్జలకు నొప్పి కలిగింది. ప్రతి పక్షనేత లేఖపై సమాధానం చెప్పాల్సింది హెూంమంత్రి, ముఖ్యమంత్రి అయితే, సజ్జలఎందుకు అంత నోటి దురద అని మాజీమంత్రి కొల్లురవీంద్ర దుయ్యబట్టారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్‌ని, ద్వారంపూడిని తరిమి కొట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు.
రేషన్ బియ్యాన్ని ఇతర దేశాలకు రవాణా చేస్తున్నాడు.
సాక్ష్యాధారాలతో సహా నిరూపించడానికి టిడిపి సిద్ధం.
- నిమ్మకాయల చినరాజప్ప, పెద్దాపురం ఎమ్మెల్యే



# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : వేగుళ్ళ



మండపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని శాసన సభ్యులు శ్రీ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట శాసనసభ్యుల వారి నివాసం నందు మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు ,ముఖ్య నాయకులతో సమావేశం శాసన సభ్యులు శ్రీ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శుక్రవారం 24వ తేదీన ఏలూరు లో జరగబోవు జోన్-2 సమావేశం గురించి చర్చించారు.వేగుళ్ళ మాట్లాడుతూ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలైన ఇదేం-ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమమును సమన్వయంతో ఇంటింటికి తిరిగి త్వరగా పూర్తి చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ముందుగా చిన్న వయస్సులోనే అకాల మరణం పొందిన నందమూరి తారకరత్నకు 2 నిమిషాలు వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ డి.సి.యం.ఎస్. చైర్మన్ రెడ్డి ప్రసాద్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మండల,పట్టణ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ , యూనిట్ ఇన్ ఛార్జ్‌లు మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## తుళ్ళూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



తుళ్లూరు మండలం బోరుపాలెం గ్రామంలో తుళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు ధనేకుల సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ , తుళ్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మౌలానా సేవలు స్ఫూర్తిదాయకం

### టీడీపీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్



మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయం లో టీడీపీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి జాఫర్ షరీఫ్ ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాఫర్ షరీఫ్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప విద్యావేత్త అని భారత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని, అలాగే అనేక భాషల పై పట్టు కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనంతరం నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ ఆయన విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చే వారని, విద్య పరంగా.ఎన్నో మహోన్నతమైన సంస్కరణలు తీసుకొని వచ్చారని, ఆయన చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని అయన చూపిన మార్గంలో అందరూ నడవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్ర మంలో రాష్ట్ర మైనారిటీ సెల్ అధి కార ప్రతినిధి హయాత్ బాబా, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఆసీఫ్ పాషా, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి నియామతుల్ల, నెల్లూరు నియో జకవర్గ మైనారిటీ అధ్యక్షుడు ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పై మాట తూలితే తాటతీస్తాం : బిటీ నాయుడు



మంత్రి గుమ్మనూరు జయరాం నోరు అదుపులో పెట్టుకోవాలి, లేకుంటే ప్రజలే బుద్ధిచెబుతారు. లోకేశ్ పై మాట తూలితే తాటతీస్తామని టీడీపీ శాసన మండలి సభ్యులు బీ.టీ నాయుడు హెచ్చ రించారు. మంత్రి అన్న సంగతి మరచి బజారు రౌడీలా మాట్లాడుతావా, కర్నూలు జిల్లాలో ఖాళీ భూములు కన్పిస్తే కబ్జా చేయటం తప్ప మంత్రిగా నాలుగేళ్ల నుంచి ప్రజలకు నువ్వు చేసిందేంటని ఆయన అన్నారు. ఒక్క రోజులోనే 180 ఎకరాలు ఎలా రిజిస్ట్రేషన్ ఎలా చేశావ్, నీకు అంత డబ్బు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. మా నాయకుడు నారా లోకేశ్ పై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోం,నీ తాట తీస్తాం. గుమ్మనూరు జయరాంకి ఆలూరు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు

## మెట్టను తవ్వేది ఎమ్మెల్యే ద్వారంపూడే : చినరాజప్ప



రామేశ్వరం పేట మెట్టను తవ్వేది కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డే అని పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ మట్టి తవ్వుకుని జగనన్న లేఅవుట్ ఫిల్లింగ్ చేసుకుని బిల్లులు పెట్టుకున్నది నిజం కాదా? నీ మీద పోటీ చెయ్యడానికి లోకేష్ ఎందుకు? కాకినాడలో మా వాళ్ళు ఉన్నారు... వాళ్ళు చాలు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నా ఆస్తులపై జ్యుడిషియల్ ఎంక్వైరీకి సిద్దం... నువ్వు సిద్ధమా? అని చంద్రశేఖర్ రెడ్డికి చినరాజప్ప సవాల్ విసిరారు. పిడిఎస్ బియ్యాన్ని ఇతర దేశాలకు తరలించేది, ద్వారంపూడి అవినీతి సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారని. టీడీపీకి వస్తున్న ప్రజాదరణను తట్టుకోలేకే ద్వారంపూడి ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు.

## అవినీతి అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా : వనమాడి కొండబాబు



ద్వారంపూడి కుటుంబ అవినీతి అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వనమాడి కొండబాబు విమర్శిం చారు. జగన్ రెడ్డి బినామీగా ఆంధ్ర రాష్ట్ర వనరులను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వనరులను దోచుకుతింటున్న కాకినాడ ఎమ్మెల్యే దోపిడి ద్వారంపూడి రెడ్డికి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడును విమర్శించే అర్హతలేదని ఆయన అన్నారు.కొండబాబు మాట్లాడుతూ ద్వారం పూడి చేస్తున్న అవినీతి అక్రమ వ్యాపారాలపై ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో పెద్దాపురంనందు చంద్రబాబు నాయుడు మాట్లాడిన మాటలు అన్నీ వాస్తవాలేనని, జగన్ అండదండలతో పేదవాడుకు అందాల్సిన రేషన్ బియ్యం ఇతర దేశాలకు తరలించి ద్వారంపూడి వేల కోట్లు సంపాదించాడని, మైనింగ్, మట్టి, ఇసుక, మాదకద్రవ్యాల వంటి అక్రమ వ్యాపారాలతో వేలకోట్ల రూపాయలు దోచుకుంటున్నారన్నారు.

## వైసిపి అరాచకంపై చర్యలు తీసుకోవాలి




గన్నవరం టిడిపి కార్యాలయం పై వైసీపీ దాడి దుర్మార్గమని, వైసిపి అరాచకంపై గవర్నర్ చర్యలు తీసుకోవాలని తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ డిమాండ్ చేశారు. కడప ఎరముక్కపల్లి తెదేపా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నేట్లపల్లి శివరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు అసహ్యించుకుంటూ టిడిపికి వస్తున్న ప్రజాదరణను చూసి వైసీపీకి వెన్నులో వణుకు పుడుతూ ఉన్మాదుల్లా మారి టిడిపి కార్యాలయాలపై, కార్యకర్తలపై దాడులు చేసి విధ్వంసాన్ని సృష్టించడం అత్యంత దారుణమని గన్నవరం టిడిపి కార్యాలయం పై వైసీపీ అరాచక శక్తులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు.ఈ పత్రిక సమావేశంలో తెదేపా నేతలు తుట్టి రాము,షేక్ అల్తాఫ్ పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాజకీయాలలో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. ఇలా ప్రత్యర్థి పార్టీ కార్యాలయాలపై దాడి చేసే సంస్కృతి ఎప్పుడూ లేదు. వైసీపీ ప్రభుత్వంలో ఇలాంటి దారుణాలను చూస్తున్నాం. - మాజీ ఎంపి కొనకళ్ల నారాయణరావు

## పట్టాభిరామ్ కుటుంబ సభ్యులకు టిడిపి నేతల పరామర్శ



గన్నవరంలో తప్పుడు కేసులో అరెస్ట్ అయిన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఇంటికి వెళ్ళి, వారి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన టీడీపీ నేతలు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, కేశినేని శివనాథ్, గద్దె రామమోహన్, బుద్ధా వెంకన్న, చెన్నుపాటి గాంధీ, కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు.

## రానున్న ఎన్నికల్లో వంశీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు



గన్నవరం నియోజవర్గంలో వైసిపి గూండాలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సృష్టించిన హింసాత్మక దహన కాండను ఉద్దేశించి అవనిగడ్డ నియోజవర్గ కార్యాలయంలో నియోజవర్గం ఇంచార్జ్ మండల బుద్ధ ప్రసాద్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాను రాను దిగజారుడు రాజకీయాలు చేస్తుందని, నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరూ లేని టైంలో పార్టీ కార్యాలయం పైన ,పార్టీ నాయకుడి ఇంటి పైన దొంగ దాడులు చేశారని, స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానికి రాజకీయ బిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీ అని, అటువంటి పార్టీ కార్యాలయం పైదాడులు చేపించిన వంశీకి రానున్న ప్రజాక్షేత్రంలో గన్నవరం నియోజవర్గ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, మాచవరపు ఆదినారాయణ, విశ్వనాథపల్లి పాప, తలశిల స్వర్ణలత, బండే నాగ వెంకట కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



తిరువూరు పట్టణం 6వ వార్డులో టిడిపి నాయకులతో కలిసి, పట్టణ అధ్యక్షులు బొమ్మసాని ఉమ మహేష్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. 6వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వార్డు లో ఉన్న ఉన్న సమస్యలను రచ్చబండ కార్యక్రమంలో చర్చించటం జరిగింది. గన్నవరంలో జరిగిన సంఘటనలను పిరికిపంద చర్యలుగా వర్ణిస్తూ, ఇటువంటి వాటిని సమర్థంగా తిప్పికొట్టాలని అన్నారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శావల దేవదత్, క్లస్టర్ ఇన్చార్జి తాళ్లూరి రామారావు, రాష్ట్ర బి.సి నాయకులు కంచిమళ్ళ శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడులో తండాలు అభివృద్ధి చేసింది కోడెలే ..

### యువనేత డాక్టర్ కోడెల శివరాం



వెనకబడిన ప్రాంతాల్లో భాగమైన పల్నాడు జిల్లాలోని తండాలను అభివృద్ధి చేసిన ఘనత మాజీ శాసనసభాపతి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద్ కి దక్కుతుందని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం స్పష్టం చేశారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మంగళవారం నకరికల్లు మండలం శివాపురం తండా గ్రామంలో పార్టీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా యువనేత డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలపై మోయలేని భారాన్ని అధిక ధరల రూపంలో ప్రజలపై రుద్దుతున్నారన్నారు. తన తండ్రి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు శాసన సభ్యులుగా కొనసాగిన సమయంలో ఎస్టీ తండాలకు చెందిన గ్రామాల్లోని ప్రజలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రభుత్వ పథకాలను రూపొందించడంలో తనదైన పాత్ర పోషించారని అన్నారు. తండాలకు కోట్ల రూపాయలు నిధులు వెచ్చించి సిమెంట్ రోడ్లు నిర్మాణం, అంగన్వాడీ భవనాలు నిర్మాణం, పాఠశాలల నిర్మాణం చేపట్టిన ఘనత కోడెలకే దక్కుతుందన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



### వాంబే కాలనీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇదేం-ఖర్మ మన మహిళలకు - మన డివిజన్ కి అంటూ మంగళవారం సాయంత్రం సెంట్రల్ నియోజకవర్గం పరిధి లోని వాంబేకాలనీ కార్పొరేటర్ కార్యాలయం వద్ద నుండి నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు బొండా ఉమ మహేశ్వరరావు పాల్గొని, మహిళలతో కలిసి ఇంటింటికి తిరగడం జరిగినది.



### ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం చిట్టి నగర్‌లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాల మీద 48వ డివిజన్ అధ్యక్షులు భోగవల్లి నాగబాబు నాయకత్వంలో డివిజన్ యూనిట్ ఇంచార్జి, తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గం అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్ ఆధ్వర్యంలో చిట్టినగర్ స్వరంగం వద్ద మాకాలమ్మ గుడి ఎదురు భాగము నందు 60 కుటుంబాలను కలిసి వివిధ రకాల సమస్యలు సేకరించటం జరిగింది.

### రాష్ట్రంలో నియంత పాలన



ఈ రాష్ట్రంలో పరిపాలన హిట్లర్ చేసిన విధంగా నియంత పాలన చేయాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆయన మాట్లాడుతూ టిడిపికి వస్తున్న ప్రజాదరణను చూసి వైసీపీకి వణుకు పుడుతుంది. వైసిపి వారు ఉన్మాదుల్లా మారి టిడిపి కార్యాలయాలపై, కార్యకర్తలపై దాడులు చేసి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వారు చేసే ఇలాంటి నియంత పాలన పై గవర్నర్ చర్యలను తీసుకోవాలని ప్రత్తిపాటి అన్నారు.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం హింసాకాండ చేస్తుంది. ప్రశ్నిస్తే కేసులు, ఎదురిస్తే దాడులు చేయటం తప్ప రాష్ట్రంలో సంక్షేమం చేయడం తెలియదు. ఇలా చేస్తూ పోతే ఒకరోజు ప్రజలే బుద్ధి చెప్తారు.

– నక్కా ఆనంద్ బాబు, మాజీ మంత్రి

# టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్ధిని గెలిపించండి : గిద్దలూరు ఇంచార్జి ముత్తుముల



మార్చి 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి గెలుపుకు ప్రతీ ఒక్కరు గ్రాడ్యుయేట్ పూర్తి అయిన వారి చేత ఓట్లు వేయించి వారి గెలుపుకు కృషి చేయాలని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా, కొమరోలు పట్టణంలోని, స్టేట్ బ్యాంకు సమీపంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం హింసాకాండ చేస్తుందని, ప్రశ్నిస్తే కేసులు, ఎదురిస్తే దాడులు చేయటం తప్ప ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్రంలో సంక్షేమం చేయటం తెలియదన్నారు. వైసీపీ రౌడీ మూకలు గన్నవరం టీడీపీ కార్యాలయం పైనే దాడులు చేసి టీడీపీ నేతలపై కేసులు పెట్టించటం దుర్మార్గమైన పాలనకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ బిజ్జాల తిరుమల రెడ్డి, బిజ్జం వెంకట రామిరెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, గోడి ఓబుల్ రెడ్డి, షేక్ నభి, కృష్ణ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాండురంగయ్య పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## కమిటి సభ్యులకు భవిష్యత్ సూచనలు



పొదిలి పట్టణంలోని 23,28,30,31 సంబంధించిన బూత్‌లలోని బూత్ కమిటీ సభ్యులను నియమించి భవిష్యత్తులో ఏ విధంగా పని పనిచెయ్యాలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పలు సూచనలు చేశారు. అలాగే వచ్చే నెలలో జరిగే తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్టీ నాయకులు ప్రతి గ్రాడ్యుయేట్ ఓటర్ ను పర్సనల్ గా కలసి ఓటు అభ్యర్థించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, వార్డులకు సంబంధించి వార్డు నాయకులు పాల్గొన్నారు.

## వాకాడులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం



వాకాడు మండలం నిడిగుర్తి పంచాయితీ నందు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం క్లస్టర్ ఇంచార్జ్ ,మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధు సూదన రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగముగా మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు జరిగింది.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జి, పార్లమెంట్ యస్సీ సెల్ అధికార ప్రతినిధి తీపలపూడి రమణయ్య , గ్రామకమిటీ అద్యక్షులు తలారి సుబ్రమణ్యం రెడ్డి , బూత్ కన్వీనర్ చినిగి వెంకటేశ్వర్లు , వార్డు మెంబర్ తంజి జీవిత, పార్లమెంట్ రైతు విభాగం ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి , పార్లమెంట్ బిసి సెల్ కార్యదర్శి పసుపు లేటి రాజయ్య,మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతా రెడ్డి, నియోజక వర్గం మహిళా కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి చిరంజీ వమ్మ, పార్లమెంట్ మత్య కార విభాగం ఉపాధ్యక్షులు మామిడి గోవిందయ్య,నియోజక వర్గం రైతు కార్యదర్శి సుధాకర్ రెడ్డి ,మండల పార్టీ ఉపాధ్యక్షులు అన్నమేటి చంద్రయ్య , నరేష్ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోటి ఖర్చుకు రూ.కోటితో ప్రచారమా?

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



వైఎస్సార్ లా నేస్తం పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 2011 మంది న్యాయవాదులకు రూ.కోటి అకౌంట్లలో వేశారని, బటన్ నొక్కింది కోటి రూపాయలకు అయితే పత్రికల్లో ప్రకటనల కోసం రూ. కోటి ఖర్చుబెట్టాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.ముత్తుకూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రకటనలు, బటన్ నొక్కుడుపై చర్యలు తీసుకోవాలి. సీఎం జగన్ రెడ్డికి పబ్లిసిటీ పిచ్చి పెరిగిపోయిందని, ఎన్నికల కోడ్ అమలు విషయంలో జగన్ రెడ్డికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయా అని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చారాణా కోడికి బారాణా మసాలా వేసినట్లు ప్రజల సొత్తును విచ్చలవిడిగా ఖర్చు పెట్టేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పేరుతో ఓ వైపు మహానుభావుల విగ్రహాలకు ముసుగులు వేశారు..ఇక్కడేమో పత్రికలకు సీఎం ఫోటో పెట్టుకుని కోట్లు ఖర్చుపెట్టి ప్రకటనలు ఇస్తున్నారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయడం ద్వారా రాష్ట్రానికి ఓ సందేశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామని, విద్యావంతులు రాష్ట్ర భవిష్యత్తుతో పాటు ఐదు కోట్ల ఆంధ్రుల భవిత గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు. ఎమ్మెల్సీలుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా అరాచక వైసీపీ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పాలని కోరుతున్నామని ఆయన అన్నారు.

## ఎస్ గొల్లపల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



కనిగిరి మండలం ఎస్ గొల్లపల్లి నందు ఇదేం కర్మ మన రాష్ట్రాన్ని కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు. మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ బేరి పుల్లారరెడ్డి ,డీకాల పెద్దన్న కత్తి దానియేలు, బత్తుల ఏడుకొండలు బాబు, పెరికే తెల్లయ్య, పెరిక యోహాను, ఇంటూరి ఏసు సుధాకర్, వార్డ్ మెంబర్ బజ్జి దేవదానం, ఇంటూరి గురయ్యా చల్లగాలి నారాయణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సల్లూర్‌లో ఇంటింటికి తిరుగుతూ ' ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



రెండవ రోజు " ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి " సల్లూర్ గ్రామంలో ఈరోజు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పొదిలి మండలంలోని ఏలూరు పంచాయతీలోగల టి. సల్లూర్ గ్రామంలో రెండవ రోజు ప్రతి ఇంటికి తిరుగుతూ ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గ్రామ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతును నొక్కే విధంగా గన్నవరం టీడీపీ ఆఫీస్ పై అధికార వైసీపీ నేతలు దాడి చేయడం దుర్మార్గం.

- ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోట్ల సుజాతమ్మ

## భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించుకుందాం



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి శుభముహూర్తాన అనంతపురం కలెక్టర్ ఆఫీస్ నందు నామినేషన్ దాఖలు చేయుచున్న సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్.జితేంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై భూమిరెడ్డి విజయాన్ని కాంక్షించారు. ఈ సందర్భంగా అనంతపురం పట్టణం ఎస్.ఎస్. ప్యారడైజ్ నందు ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించి జగన్ రెడ్డి పతనానికి నాంది పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే లు, వైకుంఠం ప్రభాకర్ చౌదరి, పార్థసారథి,ఉన్నం హనుమంత రాయ చౌదరి, మాదినేని ఉమామహేశ్వర నాయుడు, బండారు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం ఖూనీ..



గన్నవరంలో టీడీపీ ఆఫీస్‌పై దాడి ఘటనపై గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని వంశీ శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలని మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొమిన్ అహమ్మద్ హుసేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు జగన్ రెడ్డి ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తుందని తెలిపారు. ప్రతిపక్షాలు గొంతునొక్కాలా, ఎవారు మాట్లాడినా వారిని అరెస్టులు చేయడం భౌతికంగా దాడులు చేయడం పరిపాటిగా మారిందని అన్నారు. టిడిపి పార్టీ జెండా మీద గెలిచిన ఎమ్మెల్యే వల్లభనేని వంశీ టిడిపి కార్యాలయం మీద దాడి చేపిస్తుంటే పోలీసులు చూస్తూ ఉండడం వారి మీద కేసులు బుక్ చేయకుండా టిడిపి వారిపై కేసులు బుక్ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి జోన్ 5 ఇంచార్జి మోమిన్ ముస్తఫా, రేడియం నూర్ అహమ్మద్, ఇలియాస్,మనోహర్,గఫూర్, సయ్యద్,మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేతకాక వైసిపి దాడులు : ధర్మవరం సుబ్బారెడ్డి



వైసిపి ప్రభుత్వానికి అభివృద్ధి చేయడం చాతకాక దాడులకు పాల్పడుతున్నారని డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. ప్యాపిలి మండలం, వెంగళాంపల్లె గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య అధ్యక్షతన రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వర రావు యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం సుబ్బారెడ్డి, వై.నాగేశ్వరావు యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్రం అభివృద్ధి చేయడం చాతకాక వచ్చే ఎన్నికల్లో ఓడిపోతమనే భయంతో వైసీపీ నాయకులు తెలుగుదేశంపార్టీ కార్యాలయంపై, నాయకులపై దాడులు పాల్పడుతున్నారని అన్నారు.

## గంగమ్మ అమ్మవారికి బత్యాల ప్రత్యేక పూజలు



రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం కమ్మపల్లి, గ్రందేవాండ్ల పల్లి గ్రామాలలో జరిగిన శ్రీ గంగమ్మ తల్లి జాతరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ అభ్యర్థి బత్యాల చంగల్ రాయుడు హాజరయ్యారు. అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం రాయ వెంకటేశ్వర్లు ఇంట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొని టీడీపి సభ్యులందరితో కలిసి భోంచేశారు. ఇంకా పలువురు టీడీపీ నేతల ఇండ్లకు వెళ్ళి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు టిడిపి తరపున పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరైన తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, తెలుగుదేశం పార్టీ కడప కర్నూలు అనంతపురం జిల్లా నాయకులు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



### భూమిరెడ్డికి పలువురి సంఘీభావం

తెలుగుదేశంపార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు అనంతపురంలో నామినేషన్ కార్యక్రమంకు డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, బేతంచేర్ల మండలం టిడిపి అధ్యక్షులు ఉన్నం ఎల్లనాగయ్య , నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, నంద్యాల జిల్లా టిడిపి తెలుగు యువత కమిటీ నాయకులు బోరెడ్డి అభిలాష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

### భూమిరెడ్డిని గెలిపిద్దాం : బత్యాల

గ్రాడ్యుయేట్ ఎన్నికల దృష్ట్యా బుధవారం నాడు ఒంటిమిట్ట టౌన్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు తెలుగుదేశం పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మీ అమూల్యమైన ఓటుని భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి కి వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయానికి ఇక్కడి నుంచే నాంది పలకాలని సూచించారు.



### 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

43వ డివిజన్ నందు ఇంచార్జి మొహమ్మద్ జాఫర్ షరీఫ్ ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలోని భాగంగా రాష్ట్రంలో జగన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కుంటున్న అనేక సమస్యల గురించి ప్రజలకు అవగాహనా కల్పించడం జరిగింది. అలాగే వచ్చే అసెంబ్లి ఎన్నికల్లో తెలుదేశం పార్టీని ఆశీర్వాధించి తమ ఓటు హక్కును టిడిపి బలపరిచే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు.



కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్, తదితరులు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



> నేనంటే ఎందుకింత భయం జగన్? మతకలహాలు, ఘర్షణలు చెలరేగినప్పుడు ఉపయోగించే వజ్ర వాహనం ఉంది.ప్రశాంతంగా సాగుతున్న నా పాదయాత్రకి రక్షణ కల్పించాల్సిన పోలీసులు జగన్ రెడ్డి ఆదేశాలతో అడ్డంకులు సృష్టిస్తున్నారు. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# టిడిపి కార్యాలయం పై వంశీ అనుచరుల దాడులు చాలా దారుణం: సుబ్రహ్మణ్యం



రాష్ట్రంలో జగన్ పాలన సాగిస్తూ విధ్వంసాలకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారికి సహకరిస్తూ దగ్గరుండి దాడులు చేయించడం అత్యంత దుర్మార్గమని రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గన్నవరం టిడిపి కార్యాలయం పై వంశీ అనుచరులు దాడులు చేసి వాహనాలు ఘర్షించర్లు ధ్వంసం చేయటం, కళంకిత పోలీస్ అధికారులు అందుకు సహకరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ కుటుంబంలో మహిళపై గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ చేసిన వ్యాఖ్యలను బిసి నాయకులు దొంతు చిన్న ఖండించడంపై కక్ష కట్టిన వంశీ అతని అనుచరులతో వైసిపి రౌడీ మూకలతో గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి చేయించడం. టిడిపి నాయకులు కార్యకర్తలు గాయపరిచి వాహనాలను దగ్ధం చేసి కార్యాలయంలో సామాగ్రిని దహనం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వైసీపీ గూండాలు మారణహోమాన్ని సృష్టిస్తుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు దగ్గరుండి స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. టిడిపి కార్యకర్తలు, నాయకులపై మారణాయుధాలతో దాడి చేస్తే దాడి చేసిన వారిని వదిలేసి పోలీసులు టిడిపి నేతలు మీద కేసు పెట్టడం చట్ట వ్యతిరేకమన్నారు. రాష్ట్రంలో వైసిపి నేతల రూపంలో సైకోలు, రాక్షసులు ఉన్నారని గన్నవరం ఘటనతో మరోసారి స్పష్టమైనదన్నారు. దాడి జరిగి గంటలు గడిచిన మీడియా స్థానిక నేతలు వచ్చినప్పటికీ దగ్గరలో ఉన్న పోలీసులు రాకపోవడం విడ్డూరమన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం పరిపాటిగా మారిందని . రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను కూనీ చేస్తున్నారని విమర్శించారు. గన్నవరంలో జరిగిన మారణహోమం స్టేట్ స్పాన్సర్ టెర్రరిజంగా ఉందన్నారు. ప్రజా వ్యతిరేక పాలనతో టిడిపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసిపి ప్రభుత్వం నేతలు దిగజారుడు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏడాదిన్నర క్రితం టిడిపి జాతీయ కార్యాలయం పై దాడి జరిగితే పోలీస్ కూడా నమోదు చేయకుండా నిందితులను వదిలిపెట్టి ప్రోత్సహించడం చూస్తే జగన్ సైకోతత్వ పాలనకు నిదర్శనం అన్నారు. చంద్రబాబు పర్యటనకు భారీగా వస్తున్న ప్రజా స్పందనను చూసి ఓర్వలేక అనుమతులు లేవంటూ అనపర్తి వద్ద చంద్రబాబు నాయుడును అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి చేసి విధ్వంసం సృష్టించిన వంశీ వర్గీలపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందివాడ మండలంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా నందివాడ మండలం అనమనపూడి గ్రామం లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను ప్రజలకు వివరిస్తున్న నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో నందివాడ మండల పార్టీ అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని గెలిపించుకుందాం : టిడిపి ఇన్చార్జ్ అశోక్ రెడ్డి

ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి టీడీ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌ను మనమందరం కలిసి గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. బుధవారం కొమరోలు మండలంలో ఏర్పాటు చేసిన టిడిపి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థిని కచ్చితంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆ విధంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటాద్రిపాలెంలో 'ఇదేం ఖర్మ'

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఎర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు చేదూరి. సుబ్బారావు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి వైసిపి ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యువగళం పాదయాత్రలో పాల్గొన్న వేనాటి సతీష్ రెడ్డి



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిర్వహించిన యువగళం పాదయాత్రలో తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి పాల్గొన్నారు. లోకేష్ బాబు, బొజ్జల సుధీర్ రెడ్డిలతో కలిసి కొన్ని కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. లోకేష్ బాబు కు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.

## 'ఇటువంటి దాడులను ఇక సహించబోము'



గన్నవరంలోని టిడిపి కార్యాలయంపై వైసీపీ మూకలు చేసిన దాడి చాలా బాధాకరమని, ఈ అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నానని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ ప్రభుత్వ న్యాయవాది గడ్డ గురప్ప అన్నారు. ఈ మేరకు బుధవారం కడపలోని టిడిపి కార్యాలయంలో ఆయన నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. టిడిపి నాయకులు, కార్యకర్తలు భారత రాజ్యాంగాన్ని చట్టాలను గౌరవిస్తూ గాంధేయ మార్గంలో నడుస్తున్నారని, అలా కాకుండా కన్నెర్ర చేస్తే రాష్ట్రంలో ఎక్కడ వెతికిన వైసిపి పార్టీ కార్యాలయం ఒకటి కూడా కనిపించదని జగన్మోహన్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. గన్నవరం ఎమ్మెల్యే వంశీ టిడిపి పార్టీ నుంచి గెలిచి తన రౌడీ మూకలతో టిడిపి పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయించాడంటే తల్లిపాలు తాగి రొమ్మును గుద్దినట్లు అని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీని, వైసీపీ ప్రభుత్వాన్ని మరియు జగన్ రెడ్డిని బంగాళాఖాతంలో కలిపేయడానికి రాష్ట్ర ప్రజలు ఒక్కొక్కరు వెయ్యి కళ్ళతో ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.

## 'ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గెలిపించండి'



తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. వేపాడ చిరంజీవి రావుని ఒకటవ ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించండని విజయనగరం టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పీకేఎల్ రాజు అన్నారు. అధ్యాపకునిగా సుమారు 25 ఏళ్లపాటు సర్వీసు చేసి ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యల పట్ల పోరాడేందుకు 12 ఏళ్ల సర్వీసు వదిలి మన కోసం వచ్చారని, కాబట్టి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించమని కోరారు. నిరుద్యోగ సమస్యలు, జాబ్ క్యాలెండర్, ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపైన సభలో గొంతు వినిపిస్తానని అభ్యర్థి హామీ ఇచ్చారని అన్నారు.

## చంద్రబాబు సభ ఏర్పాట్ల పరిశీలన

ఈనెల 24వ తేదీన జరుగు సమావేశానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రానున్న నేపథ్యంలో సభ స్థలం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం ఏలూరు మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు(బాబు) పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి), పార్టీ కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్, పూజారి నిరంజన్, తెలుగు యువత రెడ్డి సూర్యచంద్రరావు, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు మేముసైతం

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు సంఘీభావంగా బుధవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పుత్తా నరసింహారెడ్డి తనయులు పుత్తా చైతన్య రెడ్డి, లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో మద్దతు తెలపడానికి భారీగా వాహనాల్లో వెళ్లారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1957



కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు.

మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



త్రాగునీటి సమస్య పరిష్కారం

శాసనసభ్యునిగా
కేంద్ర ప్రభుత్వ సహకారంతో
64 గ్రామాలకు రక్షిత
మంచినీటి పథకం
మంజూరు చేయించి కుప్పం
త్రాగునీటి సమస్య తీర్చారు
మన చంద్రన్న

- టి.డి. జనార్థన్

గురువారం, 23 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు

రాయలసీమ క్షామం



అగ్రనటుడిగా విరామం లేకుండా
నటిస్తున్న రోజులలో 1952
రాయలసీమ క్షామం వచ్చినప్పుడు
ప్రజాక్షేమం ఆలోచించి తానే
జోలెపట్టి చందాలు సేకరించి
రాయలసీమ వాసులకు
సహాయం అందించిన
ప్రజల మనిషి అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి. జనార్ధన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## పారిశ్రామిక అభివృద్ధిపై ఉత్తుత్తి ప్రచారం

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక పారిశ్రామిక అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్నవి కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోయే పరిస్థితి. యువతకు ఉద్యోగాలు లేకపోవడంతో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయింది. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం డాక్టర్ వైయస్సార్ నవోదయం, వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం, ఎంఎస్ఈఎంఈ రిస్టార్ట్ తదితర పథకాలు ప్రభుత్వం ప్రకటించినా అమలు తీరు మాత్రం అంతంతమాత్రంగానే ఉంది. పాలకులు మాత్రం తమ ఏలుబడిలో పారిశ్రామిక ప్రగతి బ్రహ్మాండంగా వెలిగిపోతుందని గొప్పలు చెప్పుకుంటున్నారు. పదేపదే అబద్ధాలను ప్రచారం చేస్తూ జనాన్ని నమ్మించేందుకు రకరకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. జగన్ నాయకత్వంలో పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్ర అగ్రగామిగా మారిందంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు మీడియా సమావేశాలలో ఊదర గొడుతున్నారు. తాజాగా ఈ ప్రచారం శృతిమించింది. ప్రజలకు నేరుగా వినిపించి నమ్మించేందుకు సెల్‌ఫోన్‌లకు వాయిస్ మెసేజ్‌లు పంపిస్తున్నారు. సాధారణంగా వినియోగదారులను ఆకట్టుకునేందుకు వ్యాపార సంస్థలు ఇలాంటివి చేస్తుంటాయి. అయితే పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు, రాయితీలపై ప్రభుత్వం పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తూ వాయిస్ మెసేజ్‌లు పంపడం విచారకరం. ఇందుకోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి టెలికం సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. హైదరాబాద్ ఎస్టిడి కోడ్‌తో ఉన్న నెంబర్ల నుంచి ప్రజలకు సెల్ ఫోన్‌లో మెసేజ్‌లు వస్తున్నాయి. కోవిడ్ దెబ్బకు రాష్ట్రంలో చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల పరిస్థితి చాలా దారుణంగా తయారైంది. జగన్ ప్రభుత్వం గొప్పగా ప్రకటించిన పథకాలనే సక్రమంగా అమలు చేయకపోవడంతో వేల సంఖ్యలో పరిశ్రమలు మూతపడ్డాయి. లక్షలాది కార్మికులు ఉపాధి కోల్పోయారు. పరిశ్రమలు నడపలేక, అప్పుల వాయిదాలు కట్టలేక నలిగిపోతున్నారు. రాష్ట్రంలో రెండు వేల రూపాయల కొత్త పరిశ్రమలు స్థాపించినట్టుగా ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అంతా ఉత్తిదేనని పారిశ్రామికవేత్తలు స్వయంగా చెబుతున్నారు. ప్రభుత్వ విధానాల వల్ల కొత్తగా ఎం.ఎస్.ఎం ఈలు ప్రారంభించే ఆలోచన చేయాలంటేనే భయపడే పరిస్థితి ఉందని వారంటున్నారు. సాధారణంగా పరిశ్రమల స్థాపించినప్పుడు ప్రభుత్వం కొంత సబ్సిడీ, ఇతర సాయం చేస్తుందని, కాని రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టాక మూడు సంవత్సరాల నడిపి, చెప్పిన ఉద్యోగాలు, ఉత్పత్తిలో 80 శాతం లక్ష్యం చేరుకుంటేనే సబ్సిడీలు ఇస్తామని మెలిక పెట్టిందని వాపోతున్నారు. ప్రభుత్వ విధానాల వల్ల రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు కూడా ముందుకు రావడం లేదు. టిడిపి అధికారంలో ఉండగా 2017-19 మధ్యకాలంలో పరిశ్రమలు ఐటీ రంగాల్లో ఎగుమతుల వృద్ధిరేటు 10.5%గా ఉంటే, జగన్ ప్రభుత్వం వచ్చాక 4.3 శాతానికి పడిపోవడం గమనార్హం. ఇటీవల పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం గణాంకలతో సహా ఈ వివరాలు వెల్లడించింది.

## 'మహిళాశక్తి'ని ప్రపంచానికి చూపిన చంద్రబాబు




శ్రీనివాస ప్రసాద్

మహిళా సంఘాల సందర్శనతో నేను, నా భార్య ఎంతో ఆనందించాము. వారి కళ్ళలో ఉద్వేగాన్ని, ఆశను చూసి చాలా సంతోషించాము. వారి శక్తి సామర్థ్యాలను పూర్తిగా వెలికితీయటానికి సాధనాలను సమకూర్చటం ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ మీరు సేవ చేస్తున్నారు. భారతదేశానికే కాక ప్రపంచానికే ఒక ఆదర్శాన్ని అందిస్తున్నారు. ఏపి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వున్న సమయంలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ చేసిన ప్రశంస ఇది. అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు జేమ్స్ డి వుల్ఫెన్ సన్ వంటి ప్రముఖులు తెలుగు మహిళలు సాధించిన సాధికారిత, అందుకు కారణమైన చంద్రబాబు గురించి ప్రశంసల వర్షం కురిపించినవారే. తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళా సాధికారిత విశ్వవ్యాప్త గుర్తింపు పొందిందనటానికి ఈ విధమైన ప్రముఖులు చేసిన ప్రశంసలే నిదర్శనం. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు మహిళలు సాధించిన ప్రగతి యావత్ విశ్వానికే మార్గదర్శనంగా నిలిచింది. మహిళలకు అభివృద్ధి పథంలోకి తీసుకురావలసిన అభిప్రాయాన్ని తెలుగు మహిళలు తుడిచివేశారు. అభివృద్ధి పథంలోకి రావాలంటే మహిళా సాధికారితతోనే సాధ్యమని వారు ఆచరణాత్మకంగా నిరూపించారు. చంద్రబాబు హయాంలో ఏర్పాటైన డ్వాక్రా సంఘాలు మహిళా సాధికారితకు నిలువెత్తు నిదర్శనం. ప్రభుత్వ శాఖలు క్షేత్రస్థాయిలో వున్న డ్వాక్రా సంఘాలను కలుపుకొని, సమన్వయంతో పనిచేసి వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థంగా అమలుచేయగలిగాయి. రాష్ట్ర జనాభాలో 50శాతం మంది మహిళలే. వారిలో అత్యధికులు బలహీన వర్గాలకు చెందిన పేదలే. సంప్రదాయపు కట్టుబాట్లు, నిరక్షరాస్యత వంటివి మహిళలాభివృద్ధికి ప్రతిబంధకంగా నిలిచాయి. టిడిపి అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ తొలిసారిగా మహిళాభివృద్ధిపై దృష్టి సారించారు. తెలుగింటి ఆడపడుచులుగా భావించి వారికి ఒక అన్నగా చేయూత అందించారు. ఆస్తిలో సమానహక్కు కల్పించటం ద్వారా పురుషులతో సమాన హెూదా కల్పించారు. అనంతరం చంద్రబాబు హయాంలో ప్రభుత్వ పథకాలలో వారిని భాగస్వాములను చేశారు. భూములు, ఇళ్ల స్థలాలు, చౌక ధరల దుకాణాలు వంటివాటిని మహిళలకే కేటాయించేలా చర్యలు చేపట్టారు. స్థానిక సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థలలో మహిళలలకు 33.33 శాతం రిజర్వేషన్ కల్పించారు. తదనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లో 33.33 శాతం మహిళా సంక్షేమానికి కేటాయించి చరిత్ర సృష్టించారు. అట్టడుగు స్థాయి నుంచి, అంతర్జాతీయ స్థాయివరకు వున్న అభివృద్ధి ఏజండాలో మహిళల కోర్కెలు, అవసరాలు, అభిప్రాయాలూ, నాయకత్వం, నైపుణ్యాలు వెల్లడయ్యేవిధంగా మహిళలను సంఘటిత పరచి ప్రోత్సహించారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా మహిళా శక్తి ప్రపంచానికి వెల్లడైంది. ఏ రంగంలోనైనా పురుషుల కంటే మిన్నగా రాణించగలరని మహిళలు నిరూపించారు. ప్రధానంగా గ్రామీణ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించారు. చంద్రబాబు రూపొందించిన విజన్ 2020 డాక్యుమెంట్‌లో మహిళలకు ప్రముఖ స్థానం కల్పించారు. ప్రభుత్వం అమలుచేసే అన్నీ కార్యక్రమాలలో మహిళలు భాగస్వాములుగా, లబ్ధిదారులుగా వుండేటట్టు కార్యాచరణ చేపట్టారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



కొంతమంది పోలీసులు బాధ్యత మరిచి సర్కార్‌కు ఊడిగం చేస్తున్నారు. బాధితులపైనే హత్యాయత్నం కేసులుపెట్టడం సైకోపాలనకు నిదర్శనం. మృగాల్లా పట్టాభిని కొట్టి హింసించారు. ఏపీలో జరుగుతున్న దమనకాండ చర్యలకు జగన్ బాధ్యత వహించాలి. -దేవినేని ఉమా, మాజీ మంత్రి

## మధుసూదన్ రెడ్డి అవినీతి, దోపిడీపై విచారణ జరిపిస్తాం: తిక్కారెడ్డి



టిడిపి అధికారంలోకి రాగానే మధుసూదన్‌రెడ్డి అవినీతి, దోపిడీపై విచారణ జరిపించి, ప్రజల ముందు దోషిగా నిలబెడతామని టిడిపి నేత తిక్కారెడ్డి అన్నారు. ఆయన విలేకు రులతో మాట్లాడుతూ... లోకేశ్‌కు కాళహస్తి నియోజకవర్గంలో బ్రహ్మాం డమైన ప్రజాదరణ లభించిందన్నారు. గతంలో టీడీపీ చేసిన అభివృద్ధిని ఇక్కడిప్రజలు ఇంకా విస్మరించలేదన్నారు. గతఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి, కాళహస్తి వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి చెప్పిన కల్లబొల్లిమాటలు నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. మధుసూదన్ రెడ్డి కాళహస్తి దేవాలయంలోని సొమ్మును కూడా తినేస్తున్నారని మండిపడ్డారు. పార్కింగ్ ఫీజు పేరుతో ఎమ్మెల్యే మనుషులు కాళహస్తికి వచ్చే భక్తుల్ని పీక్కుతింటున్నారని విమర్శించారు. ల్యాండ్, శాండ్ మాఫియాలతో వందలకోట్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు. జగన్ కంటే తెలివిగా మధుసూదన్ రెడ్డి ప్రభుత్వభూమిని కూడా లేఅవుట్లు వేసి అమ్మేశారన్నారు. చంద్ర బాబు, లోకేశ్‌ల పేరెత్తే అర్హత మధుసూదన్ రెడ్డికు లేదన్నారు. చంద్రబాబు, దివంగత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, లోకేశ్ వల్ల వచ్చిన పరిశ్రమలన్నీ జగన్డొ రాకతో రాయలసీమ నుంచి వెళ్లిపోయాయన్నారు. మధుసూదన్‌రెడ్డి చేసిన అవినీతి, భూకబ్జాలపై టీడీపీ ప్రభుత్వం రాగానే కమిషన్ వేసి, ఆయన్ని ప్రజల్లో దోషిగా నిలబెడుతుందన్నారు. రౌడీయిజం.. గూండాయిజం, హత్యలు, అత్యాచారాలు చేసేవారినే జగన్ ఆదరిస్తున్నారని ధ్వజమెత్తారు. గన్నవరంలో టీడీపీకార్యాలయం, నేతలపై జరిగిన విధ్వంసకాండలో పోలీసులతీరు క్షమించరానిదన్నారు. నిన్నటి గన్నవరం ఘటన పోలీస్ శాఖను తలవంచుకునేలా చేసిందని మండిపడ్డారు.

## లోకేశ్ పాదయాత్రను చూసి వైసీపీకి వణుకు పట్టుకుంది : నాగేంద్ర



లోకేశ్‌కు లభిస్తున్న ప్రజాదరణ చూసి వైసిపి బ్యాచ్‌కు వెన్నులో వణుకు పట్టుకుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర అన్నారు.

లోకేశ్ యువగళం పాదయాత్రను చూసి ఓర్వలేక, ప్రభుత్వం వైసీపీ సోషల్ మీడియా యువగళంపై పనిగట్టుకొని మరీదుష్ప్రచారం చేస్తున్నారన్నారు. పాదయాత్రకు జనం వస్తున్నారో రావడం లేదో తెలుసుకోవాలంటే స్థానిక పోలీసుల్ని అడిగితే చెబుతారని, వారు డ్రోన్లతో లోకేశ్ యాత్రను చిత్రీకరిస్తున్నారన్నారు. ఆ దృశ్యాలుచూస్తే ప్రభుత్వానికి, వైసీపీ పేటీఎంబ్యాచ్ కు వాస్తవాలు బోధ పడతాయన్నారు. పాదయాత్రలో జనంలేకపోతే ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందేమిటి?అని ప్రశ్నించారు.

లోకేశ్, చంద్రబాబు పేరు ఎత్తనిదే స్థానిక ఎమ్మెల్యేకి నిద్రపట్టడంలేదని ఎద్దేవా చేశారు. యువగళం యాత్ర చూసి ప్రభుత్వం నిజంగానే భయపడుతోందన్నారు. లోకేశ్‌ను ఇబ్బందిపెట్టేకొద్దీ ప్రభుత్వానికి, జగన్మో హన్ రెడ్డికే ఎక్కువ నష్టం జరుగుతుందన్నారు.

## కాళహస్తి వచ్చే భక్తుల్ని దండుకోవడమే మధుసూదన్ రెడ్డి పని : టీడీపీ నేత మల్లికార్జున నాయుడు



కాళహస్తి దేవాలయానికి వచ్చే భక్తుల్ని పార్కింగ్ ఫీజులు, లాడ్జిల రుసుము, ప్రసాదాల విక్రయం, పూజకార్యక్రమాల పేరుతో మధుసూదన్ రెడ్డి దోచుకుంటున్నారని టిడిపి నేత మల్లికార్జుననాయుడు ఆరోపించారు. కాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల సుధీర్ రెడ్డి నాయకత్వంలో లోకేశ్ పాదయాత్ర దిగ్విజయంగా సాగుతోందన్నారు. కలెక్షన్ కింగ్ బియ్యపు మధుసూదన్ రెడ్డి రోడ్డుపై వాహనం నడవడానికి కూడా భక్తుల నుంచి మామూళ్లు దండుకుంటున్నారని ఆరోపించారు. జగన్, మధుసూదన్ రెడ్డిలకు కప్పం కట్టలేక, ఇప్పటికే కాళహస్తి నియోజక వర్గంలోని పరిశ్రమలు, కంపెనీలు చాలావరకు మూతపడ్డాయన్నారు. వచ్చేఎన్నికల్లో బొజ్జల సుధీర్ రెడ్డిని భారీమెజారిటీతో గెలిపిస్తేనే కాళహస్తి ప్రజలు ప్రశాంతంగా బతకగలరని ఆయన అన్నారు.

## పోలీసు వ్యవస్థను వైసీపీలో విలీనం చేసారా ? : కొనకళ్ల



రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను వైసీపీ పార్టీలో విలీనం చేశారన్న అనుమానం కలుగుతుందని మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు అన్నారు. అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో కొనకళ్ల మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసకర, అరాచక పాలన కొనసాగుతుందని అన్నారు. రెండు రోజుల క్రితం గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని వైసీపీ మూకలు ధ్వంసం చేసిన నేపథ్యంలో దాడికి పాల్పడిన వారిని వదిలేసి, దాడి చేసారని పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించి, జైలుకు పంపారని అన్నారు. ఇంతవరకు దాడికి పాల్పడిన వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదని, అసలు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి జరిగిందా లేదా అనేది పోలీసులు చెప్పాలని కోరారు. నేరం చేసిన, దౌర్జన్యం చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో పోలీసులు చెప్పాలని అన్నారు. దాడి చేసిన వారిపై కేసు పెట్టి అరెస్ట్ చేయకపోగా, ప్రజాస్వామ్యాన్ని మంటగలిపి, నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇటువంటి దుర్మార్గమైన పరిస్థితులు ఇంతవరకు చూడలేదని, ఎక్కడో రాయలసీమ, పల్నాడులలో జరిగిన విధ్వంసం కృష్ణాజిల్లాకు వస్తుందని అనుకోలేదన్నారు. దాడికి పాల్పడిన వారిని అదుపులోకి తీసుకుని ఉద్రిక్త పరిస్థితులను అదుపులోకి తీసుకుని రాకుండా భాదితులను అదుపులోకి తీసుకోవడమేమిటని ప్రశ్నించారు. అభ్యంతర వ్యాఖ్యలను చేసినందుకు తెలుగుదేశం నేత పట్టాభిపై కేసులు పెట్టామని అంటున్నారు కానీ, రాష్ట్రంలో వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీల కంటే అభ్యంతరకర వ్యాఖ్యలు చేసేవారు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న ఎన్నికలలో ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే రాఘవ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో బీసీల రక్తచరిత్ర నడుస్తోంది : అనగాని



జగన్ హయాంలో బీసిల రక్తచరిత్ర నడోస్తోందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. బీసీల్లోకి కొందరికి ఎమ్మెల్సీ పదవులిస్తే.. మీరు మూడున్నరేళ్ల పాలనలో బీసీలకు చేసిన పాపం పోతుందా జగన్ ?అని ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు బీసీలపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, బీసీ మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. టీడీపీ బీసీ కార్యకర్తల్ని హత్య చేశారు. వారి పొలాలు తగుల బెట్టారు. టీడీపీ బీసీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపారు. ఇన్ని పాపాలు చేసి కొంతమంది మీ భజనపరులకు పదవులు కట్టబెడితే ఆ పాపాలు పోవన్న సంగతి జగన్ గుర్తుంచుకోవాలన్నారు. ఒకవైపు పదవులు ఇచ్చామని చెప్పుకుంటూ మరోవైపు బీసీ నాయకులపై దాడులకు తెగబడుతున్నారన్నారు. జగన్ పాలనలో బీసీలపై జరిగిన దాడులు,దౌర్జన్యాలు గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. బీసీలపై రోజుకో దాడి, పూటకో దౌర్జన్యంగా అన్నట్లుగా రాష్ట్రంలో పరిస్థితి నెలకొందన్నారు. బీసీలని వేధిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి బీసీల ఉసురు తగలక తప్పదని హెచ్చరించారు. నామినేటెడ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బీసీల్లోని కొన్ని ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 45 లక్షల జనాభా ఉన్న బెస్త కులాన్ని సీఎం విస్మరించారన్నారు. ముస్లిం మైనార్టీలకి అవకాశం కల్పించలేదన్నారు. బీసీల్లో అత్యధిక జనాభా కలిగిన గౌడ కులానికి ఎమ్మెల్సీ ఇవ్వలేదని విమర్శించారు. జగన్ బీసీల్ని ఉద్ధరిస్తున్నామంటూ ప్రచారం చేసుకోవటం తప్ప వారికి చేసిన మేలు శూన్యమన్నారు.. బీసీల్ని మోసం చేసిన జగన్‌ని గద్దె దించేందుకు బీసీలంతా ఎదురు చూస్తున్నారన్నారు.

## 'బాధితులే నిందితులు... ఇదే జగన్ చట్టం': మాణిక్యాలరావు



బాధితులే నిందితులు అని... ఇదే జగన్ చట్టం అని టీడీపీ నేత పిల్లి మాణిక్యాలరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో పోలీసులు ఈ కొత్త చట్టాన్నే అమలు చేస్తున్నారని మండిపడ్డారు. పట్టాభిని తీసుకెళ్లింది ఎవరు... పోలీసులకు అప్పగించింది ఎవరు అని ప్రశ్నించారు. ఆయన పై థర్డ్ డిగ్రీ ప్రయోగించి నడవలేకుండా చేశారన్నారు. కొంతమంది పోలీసు అధికారులు తీరు పోలీసు వ్యవస్థకే మాయని మచ్చగా ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అధికార పార్టీ నేతల దాడులే కనిపిస్తున్నాయన్నారు. పోలీసులకు ఇవేమీ కనిపించడం లేదా అని నిలదీశారు. న్యాయం కోసం పోలీస్టేషన్‌కు వెళ్లి అన్యాయమైపోతున్నారని అన్నారు. చివరకు అత్యాచార బాధితులను వదలకుండా కేసులు పెడుతున్నారని తెలిపారు. అధికార పార్టీకి కొమ్ము కాసే పోలీసులు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పోలీసులపై ప్రైవేటు కేసులు వేస్తామని... న్యాయస్థానంలో పోరాడతామని అన్నారు. న్యాయం జరిగేలోపు చట్టాన్ని చుట్టంగా మార్చుకుని జగన్ ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు ఇటువంటి పోలీసులే కోర్టు ముందు దోషులుగా నిలబడటం ఖాయమన్నారు. జగన్‌ను నమ్మి మీ జీవితాలను బలి చేసుకోవద్దు అంటూ పోలీసులకు పిల్లి మాణిక్యాలరావు హితవు పలికారు.

# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

బ్యాగ్స్ వాడకం కూడా మీ లైఫ్‌స్టైల్‌కి ప్రతిరూపం. ఉదాహరణకు మీరు జర్నీ చేసేటప్పుడు మీరు డిజైనర్ బ్యాగ్ వాడితే ఎలా ఉంటుంది. బాగోదు. అందుకే ఎప్పుడు ఏ పర్స్, ఏ బ్యాగ్ వాడాలో తెలుసుకోండి.



న్యూ ట్రెండ్

## అందంగా ముడి వేద్దాం



ఎంతందంగా తయారైనా.... ముఖాన్ని మరింత ఆకర్షణీయంగా కనిపించేలా చేసేది కేశాలంకరణే అంటే అతిశయోక్తి కాదేమో! ఒకప్పుడు అమ్మమ్మలు వేసుకున్న ముడి ఇప్పటి అమ్మాయిల మనసు దోచుకుంటోంది. పార్టీలూ, పెళ్లిళ్లు...వేడుక ఏదైనా సరే ఇప్పుడిదే ట్రెండ్. ఫ్రెంచ్ ట్విస్ట్ బన్, ట్రెడిషనల్ బన్, కర్లీమెస్సీ బన్, లో బన్, హాఫ్ బన్....అంటూ రకరకాల కొప్పులు ఇప్పుడు కొత్తగా కనిపిస్తున్నాయి. సెలబ్రిటీల నుంచి కాలేజీ అమ్మాయిల వరకూ అందరూ పై అందోన్ని ఈ స్టైల్ బాగుంది కదూ!

## నీ జీన్ ప్యాంట్ చూసి బుల్లెమ్మో..

నీ జీన్ ప్యాంట్ చూసి బుల్లెమ్మో.. నైంటీస్‌లో వచ్చిన ఈ సాంగ్ ఓ ఊపు ఊపింది. ఎంత పాపులర్ కాకపోతే జీన్ ప్యాంట్ మీదనే ఓ పాట రాసేసి ఉంటారు. ఎప్పట్నుంచో జీన్స్‌కి అలవాటు పడ్డ కుర్రకారు వాటిలోకి ఎన్ని రకాలు తీసుకొస్తే అన్ని రకాలని తమ వార్డ్‌రోబ్‌లోకి తీసుకొస్తున్నారు. మొదట్లో జీన్స్ కొద్దిగా వదులుగా ఉండేవి. కానీ, రానురాను అవి కాస్తా టైట్‌గా అయిపోయాయి. వీటికి అప్‌గ్రేడ్ మోడల్ స్కిన్నీ జీన్స్. ఈ జీన్స్ వేసుకోవడం వల్ల పర్ఫెక్ట్ షేప్ ఎలివేట్ అవ్వడంతో చాలా మంది వీటిని వేసుకునేందుకు ఆసక్తి చూపేవారు. ముఖ్యంగా సెలబ్రిటీలను చూసి వారిని ఫాలో అయ్యేవారు. వీటికనుగుణంగా ఫ్యాషన్ డిజైనర్స్ కూడా రకరకాల మోడల్స్‌లో స్కిన్నీని తయారు చేసి మార్కెట్లోకి విడుదల చేశారు. అవన్నీ చాలా ఫేమస్. ప్రతి ఒక్క అమ్మాయి స్కిన్నీ జీన్స్ వేసుకుని మురిసిపోయేవారు. రోజుకో ఫ్యాషన్‌తో కనిపించే సెలబ్రిటీలు సైతం టైట్ ప్యాంట్స్ బదులు లూజ్ ఫిట్ జీన్స్‌కి రావడం కూడా స్కిన్నీ జీన్స్ అమ్మకాలపై ఎఫెక్ట్ చూపించాయి. చాలా మంది సెలబ్రిటీలు ఫ్రీగా తమకు నచ్చిన లూజ్ ప్యాంట్స్‌లో దర్శనమివ్వడంతో చాలా మంది వాటిని ఫాలో అవుతూ అటు షిఫ్ట్ అవుతున్నట్లు ఫ్యాషన్ డిజైనర్స్ చెబుతున్నారు.



# చదువు

ఏపీ పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్‌టికెట్లను మార్చి 15 తర్వాత వెబ్‌సైట్‌లో పెట్టనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ దేవానందరెడ్డి తెలిపారు.



## త్వరలో నీట్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

దేశంలో ప్రతిష్ఠాత్మక కాలేజీల్లో మెడిసిన్ సీట్ పొందాలంటే నీట్‌లో ర్యాంక్ ఉండాలన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. ఈ ఎగ్జామ్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తుంది. అయితే నీట్-2023 రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఎన్‌టీఏ త్వరలో చేపట్టనుంది. రిజిస్ట్రేషన్ విండో ఓపెన్ అయిన తరువాత ఎన్‌టీఏ అధికారిక పోర్టల్ https://neet.nta.nic.in/ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. నీట్ యూజీ అప్లికేషన్ ఫీజు, అర్హత కార్డ్ వివరాలను ఇన్ఫర్మేషన్ బులెటిన్‌లో ఎన్‌టీఏ వెల్లడించనుంది. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఏఎంఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ వంటి కోర్సుల్లో ప్రవేశం కోసం సంబంధిత నియంత్రణ సంస్థలు నోటిఫై చేసిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం నీట్ యూజీ పరీక్షను ఎన్‌టీఏ చేపట్టనుంది.

ఉద్యోగ సమాచారం

## ఏపీ ఇంటర్ బోర్డు కీలక ప్రకటన : విద్యార్థులకు సూచన

ఏపీ ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ పెట్టకుండా కాలేజీల యాజమాన్యాలు హాల్‌టికెట్లు జారీ చేయాలని ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి శేషగిరిబాబు ఆదేశించారు. హాల్‌టికెట్లను ఇవ్వకుండా ఇబ్బంది పెడితే 18004257635 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. ఇదిలా ఉంటే ఏపీలో ఇంటర్ పరీక్షలు మార్చి 15న ప్రారంభం కానున్నాయి. సెకండియర్ పరీక్షలు మార్చి 16న ప్రారంభం కానున్నాయి. ఫస్ట్ ఇయర్ ఎగ్జామ్స్ ఏప్రిల్ 3న, సెకండియర్ ఎగ్జామ్స్ ఏప్రిల్ 4న ముగుస్తాయి. ఈఏపీసెట్ పరీక్షల్లో ఇంటర్ మార్కులకు వెయిటేజీని గత మాదిరిగానే ఇవ్వాలని ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకుంది. ఇంటర్ మార్కులకు ఈఏపీసెట్‌లో 25 శాతం వెయిటేజీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఒకప్పుడు నేను బయటకు వెళ్లినప్పుడు నన్ను నిర్మాతగా గుర్తించేవారు. నా సినిమాలంటే ఇష్టమని చెప్పేవారు. కానీ ఇప్పుడు నేను బయటకు రాగానే చాలా మంది నా దగ్గరకు వచ్చి బన్నీ(అల్లు అర్జున్) గురించి అడుగుతున్నారు. - అల్లు అరవింద్, నిర్మాత





## ప్రముఖ నటుడు ప్రభుకి అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు

ప్రముఖ నటుడు ప్రభు అస్వస్థతకు గురయినట్లు తెలుస్తోంది. ఆయన్ని కుటుంబసభ్యులు చెన్నైలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారంటూ కోలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. సోమవారం రాత్రి తీవ్ర కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా.. కిడ్నీ సంబంధిత శస్త్రచికిత్స చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని.. మరో రెండు మూడు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసే అవకాశం ఉన్నట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. ఆయన అభిమానులు ప్రభు త్వరగా కోలుకోవాలంటూ పోస్టులు పెడుతున్నారు. తమిళ నటుడే అయినా తన అద్భుతమైన యాక్టింగ్‌తో తెలుగు వారికీ ఎంతో చేరువయ్యారు.



12

యూఎస్‌లో మార్చి 12న జరగనున్న ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవానికి హీరో రాంచరణ్ యూఎస్‌కు వెళ్లారు.



## అమ్మా.. నేను ఇప్పటికీ నీ కోసం వెతుకుతున్నాను..

తల్లికి తగ్గ తనయగా పేరు తెచ్చుకునేందుకు గ్లామరస్ పాత్రలతోపాటు నటనకు ఆస్కారమున్న సినిమాలు చేస్తూ ప్రయాణాన్ని సాగిస్తుంది దివంగత అలనాటి అందాల తార శ్రీదేవి తనయ జాన్వీకపూర్. తల్లి లేని లోటును గుర్తు చేసుకుంటూ ఓ సందేశాన్ని అందరితో పంచుకుంది జాన్వీకపూర్. 'అమ్మా.. నేను ఇప్పటికీ నీ కోసం ప్రతిచోటా వెతుకుతున్నాను. ఇప్పటికీ నేను చేసే ప్రతి పని నువ్వు గర్వపడేలా ఉంటుందని ఆశిస్తున్నా.. నేను ఎక్కడికి వెళ్లినా.. నేను చేసే ప్రతి పని నీతోనే మొదలవుతుంది.. ముగుస్తుంది..' అంటూ భావోద్వేగపూరిత సందేశాన్ని ఇన్ స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. జాన్వీకపూర్ ప్రస్తుతం బవాల్, మిస్టర్ అండ్ మిసెస్ మహి చిత్రాల్లో నటిస్తోంది. వీటిలో బవాల్ చిత్రీకరణ పూర్తవగా.. మిస్టర్ అండ్ మిసెస్ మహి షూటింగ్ దశలో ఉంది.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 3వ టెస్ట్ మ్యాచ్ మార్చి ఒకటో తేదీ నుంచి జరగనుంది.



## స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నీలో హుసాముద్దీన్ శుభారంభం

ప్రతిష్ఠాత్మక స్ట్రాంజా స్మారక బాక్సింగ్ టోర్నీలో భారత యువ బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్ శుభారంభం చేశారు. మంగళవారం జరిగిన పురుషుల 57కిలోల విభాగంలో బరిలోకి దిగిన హుసాముద్దీన్..ట్యా బింగ్(బ్రెజిల్)పై అలవోక విజయం సాధించారు. ఆది నుంచి తిరుగులేని పంచ్‌లతో చెలరేగిన ఈ ఇందూరు బాక్సర్ ప్రత్యర్థికి ఎక్కడా అవకాశమివ్వకుండా పదునైన పంచ్‌లతో విరుచుకుపడి క్వార్టర్స్‌లోకి దూసుకెళ్లారు. మరోవైపు 63కిలోల విభాగంలో శివ థాపా-ఎన్‌తో ఫ్రెడ్రిక్ జెన్సన్‌పై గెలిచారు.

**నేటి మ్యాచ్‌లు**

ఆస్ట్రేలియా ఉమెన్ x ఇండియా ఉమెన్
(సా.6.30 నుంచి)

# చివరి మ్యాచ్‌లో మీర్జా ఓటమి

## కెరీర్‌కు వీడ్కోలు పలికిన భారత టెన్నిస్ స్టార్ సానియా



భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా కెరీర్ చివరి మ్యాచ్‌లో పరాజయం పాలైంది. దుబాయ్ ఈవెంట్‌తో కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టనున్నట్లు ప్రకటించిన ఈ హైదరాబాదీ.. మంగళవారం జరిగిన తొలి రౌండ్‌లో ఓడింది. మహిళల డబుల్స్ మొదటి రౌండ్‌లో సానియా మీర్జా-మాడిసన్ కీస్ (అమెరికా) ద్వయం 4-6, 0-6తో వెరోనికా-లుడ్‌మిలా (రష్యా) జంట చేతిలో ఓటమి పాలైంది. తొలి సెట్‌లో ఒక దశలో 4-4తో పట్టుదల ప్రదర్శించిన సానియా జోడీ ఆ తర్వాత అదే జోరు కొనసాగించలేకపోయింది. 2003లో ప్రొఫెషనల్ కెరీర్ ప్రారంభించిన సానియా.. 43 డబ్ల్యూటీఏ డబుల్స్ టైటిల్స్ ఖాతాలో వేసుకుంది. రెండు దశాబ్దాలపాటు కెరీర్ కొనసాగించిన సానియా.. 6 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ చేజిక్కించుకుంది. ఇందులో మూడు మహిళల డబుల్స్ కాగా.. మరో మూడు మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్స్ ఉన్నాయి. ఆసియా గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్, ఆఫ్రో-ఆసియా గేమ్స్ ఇలా అన్నింటిలోనూ మెడల్స్ చేజిక్కించుకున్న 36 ఏండ్ల సానియా.. ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ రన్నరప్‌గా నిలిచింది. కొనిసారి గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గిన మెల్‌బోర్న్‌లోనే గ్రాండ్‌స్లామ్ కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టిన సానియా.. తాజా పరాజయంతో ప్రొఫెషనల్ టెన్నిస్‌కు దూరమైంది. ఇప్పటి వరకు కెరీర్‌లో లెక్కకు మిక్కిలి టైటిల్స్ సాధించిన సానియా మీర్జా.. ఆటతో పాటు ఆటేతర విషయాలతోనూ తరచూ వార్తల్లో నిలిచింది.

